RNI NO.TELTEL/2023/12249

# హైదరాబాద్ పల్స్

జాతీయ తెలుగు దినపత్రిక

దేశం ముఖ్యం.... దేశ ప్రజల భద్రత ముఖ్యం.... మతం కాదు...

విలేకరులు కావలెను

హైదరాబాద్ పల్స్

"ఎంతకైనా తెగిస్తాం... ప్రజల గొంతుకై నిలుస్తాం" అనే నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన హైదరాబాద్ పల్స్ జాతీయ దినపత్రికకు తెలుగు రాష్ట్రాలలోని అన్ని మండల, నియోజకవర్గాల, జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను. • సీనియర్లకు ప్రాధాన్యత కలదు.


సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్

Dr. RAHUL KUMAR 9989834020

K. Naveen Kumar 94406 53413

సీఈఓ : కె నవీన్ కుమార్ | ఎడిటర్: డా. రాహుల్ కుమార్ | సంపుటి: 03 | సంచిక : 75 | పేజీలు : 08 | సోమవారం | 23-03-2026 | వెల :4/-

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD, SANGAREDDY, WARANGAL, MANCHIRYAL, VIJAYWADA, GUNTUR, KURNOOL, TIRUPATI, KADAPA, BENGALURU, MUMBAI, CHENNAI, DELHI.




# రైతు భరోసా నిధులు విడుదల

రైతు భరోసా నిధులు విడుదల చేసిన సీఎం

అన్నదాతల ఖాతాల్లో జమయ్యేది మాత్రం ఈరోజు కాదు

రైతు భరోసా కింద 1.50 కోట్ల ఎకరాలకు సాయం

రూ.9వేల కోట్ల రైతు భరోసా నిధుల విడుదల

తొలి విడతగా రూ.3,590 కోట్లు అన్నదాతల ఖాతాల్లో నిధులు జమ చేయనున్న ప్రభుత్వం

హైదరాబాద్ పల్స్,సిద్దిపేట

రాష్ట్రంలోని రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా పథకాన్ని ప్రారంభించింది. దీనికి సంబంధించిన నిధులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేశారు. ఈ పథకం కింద 1.50 కోట్ల ఎకరాలకు సాయం

2

## 25 ఏళ్లుగా అధికారంలో..

ప్రభుత్వాధినేతగా ప్రధాని మోదీ సరికొత్త రికార్డు

భారత్‌లో అత్యధిక కాలం ప్రభుత్వాధినేతగా మోదీ రికార్డు

సిక్కిం మాజీ సీఎం పవన్ కుమార్ చామ్లింగ్ రికార్డు బ్రేక్

సీఎంగా, పీఎంగా కలిపి 25వ సంవత్సరంలోకి అడుగు

సోషల్ మీడియాలోనూ అరుదైన మైలురాళ్లు దాటిన ప్రధాని

యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రపంచ నేతల్లో అగ్రస్థానం

హైదరాబాద్ పల్స్,డెస్క్

ప్రధాని నరేంద్ర మోదీ భారత రాజకీయాల్లో ఓ చారిత్రక మైలురాయిని అందుకున్నారు. ఎన్నికైన ప్రభుత్వానికి అత్యధిక కాలం అధినేతగా పనిచేసిన వ్యక్తిగా ఆయన సరికొత్త రికార్డు సృష్టించారు. ఈ



2

2

## బిల్డింగ్ రూల్స్‌లో కీలక మార్పులు

టీడీఆర్‌పై కొత్త గైడ్‌లైన్స్ జారీ

భవన నిర్మాణ నిబంధనలపై తెలంగాణ ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలు

21 మీటర్ల కంటే ఎత్తైన భవనాలను హైరైజ్‌గా గుర్తింపు

నిబంధనలకు లోబడి అదనపు అంతస్తుల నిర్మాణానికి అనుమతి

బిల్డింగ్ అనుమతి, ఆక్యుపెన్సీకి ముందు టీడీఆర్ సమర్పణ తప్పనిసరి

సెట్‌బ్యాక్‌లో 10 శాతం వరకు సడలింపులకు అవకాశం

## శత్రుదేశాల నీటి ప్లాంట్లే మా లక్ష్యం!

ట్రంప్ హెచ్చరికకు ఇరాన్ కౌంటర్

గల్ఫ్ దేశాలు 90 శాతం మంచినీటికి ఈ ప్లాంట్లపైనే ఆధారపడతాయి

ఒక్క క్షిపణి దాడితో కోట్లాది మందికి నీటి కష్టాలు తప్పవని హెచ్చరిక

హర్మూజ్ వివాదం 'నీటి యుద్ధం' వైపు మళ్లుతోందని ఆందోళన

2




## మేం భారత్ పై బాంబులు వేస్తాం



2

అమెరికా మాపై దాడి చేస్తే, మేం భారత్ పై బాంబులు వేస్తాం: పాక్ మాజీ రాయబారి

ఢిల్లీ, ముంబైలను లక్ష్యంగా చేసుకుంటామని అబ్దుల్ బాసిత్ వ్యాఖ్య

ఇది వ్యూహాత్మక ఉన్మాదమేనని స్వయంగా అంగీకారం

బాసిత్ బాధ్యతారహిత వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు

హైదరాబాద్ పల్స్,డెస్క్

పాకిస్థాన్ మాజీ దౌత్యవేత్త అబ్దుల్ బాసిత్ తీవ్ర వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఒకవేళ అమెరికా తమ దేశంపై దాడి చేస్తే, అందుకు ప్రతీకారంగా తాము భారత్‌ను లక్ష్యంగా చేసుకుంటామని హెచ్చరించారు. ఢిల్లీ, ముంబై నగరాలపై

2

## మారనున్న పాలిటెక్నిక్, ఐటీఐల భవిష్యత్

తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్స్ వర్సిటీ పరిధి విస్తరణ

వర్సిటీ కిందకు 113 పాలిటెక్నిక్, 282 ఐటీఐ కాలేజీలు

రద్దు కానున్న రాష్ట్ర సాంకేతిక విద్యా శిక్షణ మండలి

ఉన్నత విద్యాశాఖ పరిధిలోకి స్కిల్స్ యూనివర్సిటీ


విద్యా విధానం-2026 సిఫార్సుల మేరకు కీలక మార్పులు

## రైతాంగం పచ్చగా ఉంటే రాజ్యం బాగుంటుంది: మంత్రి తుమ్మల

హైదరాబాద్ పల్స్,సిద్దిపేట

ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధిపేట జిల్లాలో పర్యటించారు. నంగునూరు మండలం నర్మేట గ్రామంలో 300 కోట్లతో నిర్మించిన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభించారు.

## చమురు, గ్యాస్ సరఫరాపై ఉన్నత స్థాయి సమీక్ష



పశ్చిమాసియా సంక్షోభం నేపథ్యంలో ప్రధాని మోదీ ఉన్నతస్థాయి సమీక్ష

పెట్రోలియం, గ్యాస్, విద్యుత్, ఎరువుల సరఫరాపై ప్రధానంగా చర్చ

అంతర్జాతీయ పరిణామాలను నిశితంగా గమనిస్తున్న కేంద్ర ప్రభుత్వం

ఇప్పటికే 70% చమురు దిగుమతులు గల్ఫ్ యేతర దేశాల నుంచేనన్న అధికారులు

ఎల్‌పీజీ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేవని స్పష్టీకరణ

2

హైదరాబాద్ పల్స్,డెస్క్

పశ్చిమాసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. దేశంలో పెట్రోలియం, ముడి చమురు, గ్యాస్, విద్యుత్, ఎరువుల రంగాల్లో సరఫరాకు ఎలాంటి ఆటంకాలు లేకుండా

## అవమానాలు ఇక..చాలు..

రాజీనామాకు ముహూర్తం ఖరారు చేసిన జీవన్ రెడ్డి

కాంగ్రెస్ పార్టీని వీడనున్న మాజీ మంత్రి జీవన్‌రెడ్డి

పార్టీలో అవమానాలు భరించలేకే ఈ నిర్ణయమన్న సీనియర్ నేత

ఈ నెల 25న పార్టీకి రాజీనామా చేయనున్నట్టు వెల్లడి

కార్యకర్తలతో చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని స్పష్టం

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి టి. జీవన్‌రెడ్డి పార్టీని వీడాలని సంచలన

2





## శ్లాబు కూలి ఇద్దరు మృతి

హైదరాబాదులో శ్లాబు కూలి ఇద్దరు ఎలక్ట్రీషియన్ల మృతి

బేగంపేటలో అపార్ట్‌మెంట్ శ్లాబు కూలి ఇద్దరి మృతి

కరెంటు పని చేస్తుండగా ప్రమాదం.. ఇంటి యజమానికి తీవ్ర గాయాలు

ఇంటి యజమాని పరిస్థితి విషమం

2

# బిల్డింగ్ రూల్స్‌లో కీలక మార్పులు

మొదటి పేజీ రువాయి

తెలంగాణలో భవన నిర్మాణ నిబంధనలపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ట్రాన్స్‌ఫరబుల్ డెవలప్‌మెంట్ రైట్స్ (టీడీఆర్) వినియోగంపై కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది. ఈ మేరకు 21 మీటర్ల కంటే ఎక్కువ ఎత్తు ఉన్న భవనాలను ఇకపై హైరైజ్‌గా పరిగణించనున్నట్లు స్పష్టం చేసింది. నిర్మాణ రంగంలో పారదర్శకత, క్రమబద్ధీకరణ లక్ష్యంగా ఈ మార్పులు చేసినట్లు తెలుస్తోంది.కొత్త నిబంధనల ప్రకారం 2000 చదరపు మీటర్ల కంటే ఎక్కువ విస్తీర్ణం ఉన్న ప్లాట్లలో అదనపు అంతస్తుల నిర్మాణానికి ప్రభుత్వం అవకాశం కల్పించింది. 40 అడుగుల రోడ్డు వద్ద 3 అంతస్తులు, 60 అడుగుల రోడ్డు వద్ద 4, 80 అడుగుల రోడ్డు వద్ద 5 అదనపు అంతస్తుల నిర్మాణానికి అనుమతి ఇచ్చింది. అయితే, 10 అంతస్తులు దాటిన భవనాలకు టీడీఆర్ వినియోగాన్ని తప్పనిసరి చేసింది. 20 అంతస్తులు దాటిన భవనాలకు 5 శాతం టీడీఆర్ లోడింగ్ కల్పించారు.750 నుంచి 2000 చదరపు మీటర్ల ప్లాట్లలో నిర్మించే 18 నుంచి 21 మీటర్ల ఎత్తున్న భవనాలకు టీడీఆర్ వాడకాన్ని తప్పనిసరి చేశారు. నాన్ హైరైజ్ భవనాలకు టీడీఆర్ ద్వారా సెట్‌బ్యాక్‌లో సడలింపులు ఇవ్వగా, హైరైజ్ భవనాల్లో 10 శాతం వరకు సెట్‌బ్యాక్ రిలాక్సేషన్‌కు అనుమతించారు.భవన నిర్మాణ అనుమతి కోసం దరఖాస్తు చేసే సమయంలోనే 50 శాతం టీడీఆర్ సమర్పించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. మిగిలిన 50 శాతాన్ని ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ జారీకి ముందు చెల్లించాల్సి ఉంటుందని తాజా ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ మార్పులు నిర్మాణ రంగంపై గణనీయమైన ప్రభావం చూపే అవకాశం ఉంది.

# మేం భారత్ పై బాంబులు వేస్తాం

మొదటి పేజీ రువాయి

బాంబు దాడులకు దిగుతామని ఆయన చేసిన వ్యాఖ్యలు కలకలం రేపుతున్నాయి.ఓ చర్చా కార్యక్రమంలో పాల్గొన్న ఆయన... "అమెరికా మాపై దాడి చేస్తే, మేం వెంటనే భారత్‌పై దాడి చేయాలి. ముంబై, ఢిల్లీలను వదిలిపెట్టం. ఆ తర్వాత ఏం జరుగుతుందో చూద్దాం" అని పేర్కొన్నారు. తమ దేశ అణు సంపదను లక్ష్యంగా చేసుకున్నా ఇదే తరహా ప్రతిస్పందన ఉంటుందని అన్నారు. అయితే, ఇది దాదాపు అసాధ్యమైన సందర్భమని అంగీకరిస్తూనే, దీనిని 'వ్యూహాత్మక ఉన్మాదం'గా అభివర్ణించడం గమనార్హం.2014 నుంచి 2017 వరకు భారత్‌లో పాకిస్థాన్ హైకమిషనర్‌గా పనిచేసిన బాసిత్ నుంచి ఇలాంటి బాధ్యతారహిత వ్యాఖ్యలు రావడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్‌తో సరిహద్దు ఉద్రిక్తతలు ఎదుర్కొంటోంది. ఈ సమయంలో భారత్‌ను అనవసరంగా వివాదంలోకి లాగుతూ బాసిత్ మాట్లాడటంపై సోషల్ మీడియాలో భారతీయులు తీవ్రంగా మండిపడుతున్నారు.పాక్ అధికారులకు తమ సమస్యలను పక్కనపెట్టి భారత్‌ను బెదిరించడం అలవాటుగా మారిందని నెటిజన్లు విమర్శిస్తున్నారు. ఈ వ్యాఖ్యలపై భారత ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి స్పందన రాలేదు.

# అవమానాలు ఇక చాలు...

మొదటి పేజీ రువాయి

నిర్ణయం తీసుకున్నారు. గత 20 నెలలుగా పార్టీలో తీవ్ర అవమానాలు, మానసిక క్షోభ అనుభవిస్తున్నానని, ఇకపై కొనసాగలేనని ఆయన స్పష్టం చేశారు. ఈ నెల 25న కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేయనున్నట్టు ప్రకటించారు.ఈ మేరకు జగిత్యాల జిల్లాకు చెందిన తన ముఖ్య అనుచరులు, కార్యకర్తలకు ఆయన ఒక లేఖ రాశారు. "అవమానాలు భరిస్తూ పార్టీలో కొనసాగలేను" అని ఆ లేఖలో తన ఆవేదనను జీవన్‌రెడ్డి వ్యక్తం చేశారు. పార్టీలో తనకు రాజకీయంగా ఇబ్బందికర పరిస్థితులు సృష్టిస్తున్నారని, ఇది మానసికంగా ఎంతో బాధించిందని ఆయన వాపోయారు.తన భవిష్యత్ రాజకీయ కార్యాచరణపై త్వరలోనే స్పష్టత ఇస్తానని జీవన్‌రెడ్డి తెలిపారు. స్థానిక నేతలు, కార్యకర్తలతో సమావేశమై, వారి సలహాలు సూచనలు తీసుకున్న తర్వాతే తుది నిర్ణయం ప్రకటిస్తానని లేఖలో పేర్కొన్నారు. "నా రాజకీయ ప్రస్థానంలో మీ తోడు, మార్గదర్శనం కావాలి" అని ఆయన కార్యకర్తలను కోరారు.జీవన్‌రెడ్డి రాజీనామా ప్రకటనతో ఆయన ఏ పార్టీలో చేరతారనే దానిపై జగిత్యాల జిల్లా రాజకీయ వర్గాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఆయన నిర్ణయం స్థానిక రాజకీయాలపై ఎలాంటి ప్రభావం చూపుతుందోనని ఆసక్తిగా చర్చించుకుంటున్నారు.

# రైతాంగం పచ్చగా ఉంటే రాజ్యం బాగుంటుంది: మంత్రి తుమ్మల

మొదటి పేజీ రువాయి

అలానే అక్కడే 40 కోట్లతో చేపట్టనున్న ఆయిల్ రిఫైనరీకి శంకుస్థాపన చేశారు. జిల్లాలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రఘునందన్ రావు పాల్గొన్నారు.మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ..' గత ప్రభుత్వ నిర్వాకల వల్ల ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఉన్నా రైతులకు భరోసా ఇస్తూ రూ. 2 లక్షల ఏకబిగిన రుణమాఫీ చేశాం. రైతాంగం పచ్చగా ఉంటే రాజ్యం బాగుంటుంది. మొదటి రెండేళ్లలో లక్షా 4 వేల కోట్లు రైతులకు ఇచ్చాం. రైతు కళ్లలో ఆనందం చూసే దాకా ఎవరేమన్నా వెనకడుగు వేయం. రాబోయే రోజుల్లో దిగుమతి చేసుకుంటున్న పంటలకు కూడా బోనస్ ఇవ్వాలనేది ప్రభుత్వ ఆలోచనగా ఉంది. ఈ రోజు ఆయిల్ పామ్ పంట 30 జిల్లాల్లో వస్తున్నది. అందుకే ఆగమేఘాల మీద ఇక్కడ ఆయిల్ ఫ్యాక్టరీ పూర్తి చేసి ప్రారంభించుకుంటున్నాం' అని తెలిపారు.పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ మాట్లాడుతూ..'కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ఈ రెండేళ్లలో అమలు చేస్తూ వస్తున్నాం. ఎవరెన్ని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డికి ఒక విజన్, దూరదృష్టి ఉంది. కాంగ్రెస్, సోనియా ఒక మాట ఇస్తే అది నెరవేరుతుంది. కాంగ్రెస్ మైనార్టీల, పేదల, బీసీ, ఎస్సీల పక్షపాత ప్రభుత్వం' అని అన్నారు.

### శత్రుదేశాల నీటి

# ప్లాంట్లే మా లక్ష్యం!

మొదటి పేజీ రువాయి

హర్మూజ్ జలసంధిని తెరవాలంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన 48 గంటల హెచ్చరికలకు ఇరాన్ తీవ్రంగా స్పందించింది. తమ దేశంలోని విద్యుత్ కేంద్రాలపై దాడి చేస్తే, పశ్చిమాసియాలోని శత్రుదేశాల మంచినీటి ప్లాంట్లనే లక్ష్యంగా చేసుకుంటామని ఘాటుగా హెచ్చరించింది. ఈ మేరకు ఇరాన్ సైనిక ఉన్నతాధికారులు చేసిన ప్రకటన గల్ఫ్ ప్రాంతంలో కొత్త ఉద్రిక్తతలకు దారితీసింది.పశ్చిమాసియాలోని సౌదీ అరేబియా, యూఏఈ, కువైట్ వంటి దేశాలు తమ తాగునీటి అవసరాల్లో దాదాపు 90 శాతం సముద్రపు నీటిని శుద్ధి చేసే డీశాలినేషన్ ప్లాంట్లపైనే ఆధారపడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇరాన్ హెచ్చరికలకు ప్రాధాన్యత ఏర్పడింది. ఈ ప్లాంట్లపై చిన్న క్షిపణి దాడి జరిగినా కోట్లాది మంది ప్రజలు తీవ్ర నీటి సంక్షోభంలో చిక్కుకుంటారు.విద్యుత్ ప్లాంట్లతో పోలిస్తే నీటి శుద్ధి కేంద్రాల పునరుద్ధరణ అత్యంత ఖర్చుతో కూడుకున్నది, ఎక్కువ సమయం తీసుకుంటుంది. అందుకే తమపై దాడి జరిగితే శత్రుదేశాల మనుగడనే దెబ్బతీసేలా ఈ ప్రణాళికను ఇరాన్ సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఈ ప్రకటనతో అమెరికాకే కాకుండా, ఆ దేశ మిత్రపక్షాలైన అరబ్ దేశాలకు కూడా ఇరాన్ పరోక్షంగా వార్నింగ్ ఇచ్చింది. దీంతో హర్మూజ్ జలసంధి వివాదం ఇప్పుడు 'నీటి యుద్ధం' వైపు మళ్లుతోందని విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ట్రంప్ విధించిన గడువు సమీపిస్తున్న వేళ, ఇరు దేశాల నుంచి వస్తున్న ఇటువంటి కవ్వింపు చర్యలు, ప్రతిస్పందనలు గల్ఫ్‌లో యుద్ధ వాతావరణాన్ని మరింత వేడెక్కిస్తున్నాయి

# రైతు భరోసా నిధులు విడుదల

మొదటి పేజీ రువాయి

అందించనున్నారు. దీనికోసం రూ.9 వేల కోట్లను ప్రభుత్వం సమకూర్చుకుంది. సిద్దిపేట జిల్లా నర్మెటలో ఆదివారం జరిగిన సభలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇతర మంత్రుల సమక్షంలో సీఎం ఈ నిధులను విడుదల చేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన ముఖ్యమంత్రి, ఆర్థిక సమస్యలు ఇబ్బంది పెడుతున్నా రైతుల విషయంలో వెనకంజ వేయటం లేదని పేర్కొన్నారు. ఆర్థిక సమస్యలు అభివృద్ధికి అవరోధంగా మారాయని, ఎన్ని ఇబ్బందులు ఉన్నా, రైతు సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని తెలిపారు. రైతు భరోసా నిధులను మొత్తం 3 విడతల్లో పూర్తి చేస్తామని, 45 రోజుల్లో 3 విడతల్లో రైతుల ఖాతాల్లో రూ.9 వేల కోట్లు వేయనున్నామని వెల్లడించారు. రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చి, రుణమాఫీ కూడా చేశామని గుర్తు చేసిన సీఎం, వరికి బోనస్ ఇస్తున్నామని, వరదల వల్ల నష్టపోతే పరిహారం ఇస్తున్నామని వివరించారు. రైతుల కోసం ఇప్పటివరకు రూ.1.40 లక్షల కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు.

**పంటల విధానంలో మరిన్ని మార్పులు రావాలి**

తెలంగాణ ప్రాంతం నిజాం కాలంలోనే వాణిజ్య పంటలకు ప్రసిద్ధిగా ఉండేదని గుర్తు చేసిన సీఎం, రాష్ట్రంలో పంటల విధానంలో మరిన్ని మార్పులు రావాలని పిలుపునిచ్చారు. గతంలో రంగారెడ్డి జిల్లాలో కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు బాగా పండించే వారని, రియల్ ఎస్టేట్ వ్యాపారం వల్ల రంగారెడ్డి జిల్లా పంటల సాగు తగ్గిందన్నారు. ఫలితంగా కూరగాయలు, పండ్లు ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకోవాల్సి వస్తోందని వ్యాఖ్యానించారు. ఈ క్రమంలోనే కేంద్రం 50 లక్షల టన్నుల వరి మాత్రమే కొంటామని చెప్తోందన్న ఆయన, పంట మార్పిడి ద్వారా మాత్రమే వ్యవసాయం లాభసాటి అవుతుందని స్పష్టం చేశారు.తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 73 లక్షల మంది రైతులున్నారు. వీరందరికీ తొలి విడతలో ఒక ఎకరం వరకు సాయం అందించనున్నారు. దీనికోసం రూ.3,590 కోట్లు ఆదివారం ఆర్బీఐ ద్వారా బ్యాంకులకు, అటు నుంచి రైతులకు చేరవేయనున్నారు. అయితే ఆదివారం సెలవు కావడంతో ఈ నిధులు సోమవారం అన్నదాతల బ్యాంకు ఖాతాల్లో జమవుతాయి. రెండో విడతగా ఇరవై రోజుల అనంతరం రూ.2,650 కోట్లు, తర్వాత మూడో విడతగా రూ.2,760 కోట్లు విడుదల చేయనున్నారు. తెలంగాణలోని మొత్తం రైతుల్లో 24.32 లక్షల మందికి ఎకరం వరకు వ్యవసాయ భూమి ఉంది. మిగిలిన 48.68 లక్షల మందికి ఎకరం కంటే ఎక్కువ వ్యవసాయ భూములు ఉన్నాయి.

**పంటల మార్పిడి చేస్తే బోనస్**

పంటల మార్పిడిని ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. దీనికోసం రాష్ట్రంలో అధిక కొరత, డిమాండ్ ఉన్న పంటలకు బోనస్ ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. ఆదివారం నర్మెటలో జరిగే రైతు ఉత్సవాల్లో కొత్త పంటలకు బోనస్‌పై విధాన నిర్ణయం ప్రకటించే అవకాశమున్నట్లు తెలిసింది. రాష్ట్రంలో ప్రతి సంవత్సరం రెండు సీజన్లలో 30 రకాల పంటలను పండిస్తున్నారు. వీటిని 2.14 కోట్ల ఎకరాల్లో సాగు చేస్తున్నారు. ఇందులో 1.28 కోట్ల ఎకరాల్లో వరి, 50 లక్షల ఎకరాల్లో పత్తి ప్రధాన పంటలుగా వేస్తున్నారు. తర్వాత స్థానాల్లో మొక్కజొన్న, కందులు, సోయాబీన్ ఉన్నాయి.ప్రభుత్వం రెండేళ్లుగా సన్నవడ్లకు ప్రోత్సాహకం అందజేస్తోంది. దీనికోసం క్వింటాకు రూ.500 చొప్పున బోనస్ ఇస్తోంది. దీనికి 2025-26 బడ్జెట్‌లో రూ.1,800 కోట్లు కేటాయించింది. ఆయిల్‌పామ్‌తో పాటు ఇతర నూనె గింజలు, మొక్కజొన్న, పసుపు, పప్పు ధాన్యాలు, వేరు శనగ పంటలకు సైతం బోనస్ ఇవ్వాలని రైతుల నుంచి డిమాండ్లు పెరగడంతో ప్రభుత్వం దానిపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. దీనిలో భాగంగానే 2026-27 బడ్జెట్‌లో పంటల బోనస్‌కు మొత్తంగా రూ.3,500 కోట్లు కేటాయించినట్లు తెలుస్తోంది.

# శ్లాబు కూలి ఇద్దరు మృతి

మొదటి పేజీ రువాయి

హైదరాబాద్‌లోని బేగంపేటలో ఆదివారం ఘోర ప్రమాదం జరిగింది. ఓ అపార్ట్‌మెంట్‌లోని బాల్కనీ శ్లాబు కూలిపోవడంతో ఇద్దరు ఎలక్ట్రీషియన్లు అక్కడికక్కడే మృతి చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. పంజాగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని కుందన్‌బాగ్, మెథడిస్ట్ కాలనీలో ఈ ఘటన చోటుచేసుకుంది.పోలీసుల వివరాల ప్రకారం, మూడో అంతస్తులోని తన ఫ్లాట్‌లో ఎలక్ట్రికల్ పనుల కోసం ఇంటి యజమాని దివాకర్ ప్రసాద్ ఇద్దరు ఎలక్ట్రీషియన్లను పిలిపించారు. ఆసిఫ్‌నగర్‌కు చెందిన దేవిదాస్ (56), వివేక్ (32) పనులు చేస్తుండగా, యజమాని దివాకర్ బాల్కనీలో నిల్చుని ఉన్నారు. ఈ క్రమంలో బాల్కనీ శ్లాబు ఒక్కసారిగా కూలిపోవడంతో ముగ్గురూ కిందపడిపోయారు.ఈ దుర్ఘటనలో దేవిదాస్, వివేక్ అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన దివాకర్ ప్రసాద్‌ను ఆసుపత్రికి తరలించగా, ఆయన పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# 25 ఏళ్లుగా అధికారంలో..

మొదటి పేజీ రువాయి

క్రమంలో సిక్కిం మాజీ సీఎం పవన్ కుమార్ చామ్లింగ్ పేరిట ఉన్న రికార్డును మోదీ అధిగమించారు. ప్రజా జీవితంలో నాయకత్వ బాధ్యతలు చేపట్టి ఆయన 25వ సంవత్సరంలోకి అడుగుపెట్టారు.పవన్ కుమార్ చామ్లింగ్ సిక్కిం సీఎంగా 8,930 రోజులు పదవిలో కొనసాగగా, నరేంద్ర మోదీ ఆ రికార్డును దాటి 8,931 రోజులు పూర్తి చేసుకున్నారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా, భారత ప్రధానిగా ఆయన పనిచేసిన కాలాన్ని కలిపి ఈ ఘనత సాధించారు. ఈ అరుదైన మైలురాయి ఆయన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానానికి, నిరంతర ప్రజాసేవకు నిదర్శనంగా నిలుస్తోందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

**సీఎంగా, పీఎంగా అత్యధిక కాలం**

నరేంద్ర మోదీ 2001 అక్టోబర్ 7న గుజరాత్ ముఖ్యమంత్రిగా తొలిసారి బాధ్యతలు చేపట్టారు. 2014 మే 21 వరకు, దాదాపు 13 ఏళ్లకు పైగా ఆ పదవిలో కొనసాగి, గుజరాత్‌కు అత్యధిక కాలం పనిచేసిన సీఎంగా నిలిచారు. అనంతరం 2014 మే 26న 14వ భారత ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేశారు. స్వాతంత్ర్యం తర్వాత జన్మించి ప్రధాని అయిన తొలి వ్యక్తిగా, వరుసగా 2014, 2019, 2024 లోక్‌సభ ఎన్నికల్లో గెలిచిన నేతగా ఆయనకు పలు రికార్డులు ఉన్నాయి. పూర్తి మెజారిటీ సాధించిన తొలి కాంగ్రెసేతర ప్రధానిగా, రెండు పూర్తి పదవీకాలాలు పూర్తిచేసి మూడోసారి అధికారంలోకి వచ్చిన తొలి కాంగ్రెసేతర నేతగా కూడా ఆయన ఘనత సాధించారు.

**సోషల్ మీడియాలోనూ పలు మైలురాళ్లు**

రాజకీయ రికార్డులతో పాటు, డిజిటల్ ప్రపంచంలోనూ మోదీ తనదైన ముద్ర వేస్తున్నారు. ఈ ఏడాది ఆయన సోషల్ మీడియాలోనూ పలు మైలురాళ్లను దాటారు. ఇటీవలే తన యూట్యూబ్ ఛానెల్‌లో 3 కోట్ల మంది సబ్‌స్క్రైబర్లను సంపాదించుకుని, ప్రపంచ నేతల్లో అగ్రస్థానంలో నిలిచారు. గత ఫిబ్రవరిలో ఇన్‌స్టాగ్రామ్‌లో 10 కోట్ల మంది ఫాలోవర్లను దాటిన తొలి ప్రపంచ నేతగా రికార్డు సృష్టించారు. ప్రస్తుతం ఆయనకు ఇన్‌స్టాలో 10.1 కోట్ల మంది, ఎక్స్ (ట్విట్టర్) లో 10.64 కోట్ల మంది ఫాలోవర్లు ఉన్నారు.

# మారనున్న పాలిటెక్నిక్, ఐటీఐల భవిష్యత్

మొదటి పేజీ రువాయి

తెలంగాణలో నైపుణ్యాభివృద్ధి విద్యలో ప్రభుత్వం విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది. యువతకు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో, రాష్ట్రంలోని అన్ని పాలిటెక్నిక్ కాలేజీలు, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను (గతంలో ఐటీఐలు) తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకువస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఏకీకరణతో నైపుణ్య శిక్షణకు సంబంధించిన అన్ని సంస్థలు ఒకే గొడుగు కిందకు రానున్నాయి.ప్రభుత్వ తాజా నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 113 ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్ కాలేజీలు స్కిల్స్ వర్సిటీ కిందకు రానున్నాయి. దీని ఫలితంగా, ఇప్పటివరకు ఈ కాలేజీల సిలబస్, పరీక్షల నిర్వహణను పర్యవేక్షిస్తున్న రాష్ట్ర సాంకేతిక విద్యా శిక్షణ మండలి (ఎస్‌బీటీఈటీ) రద్దు కానుంది. అదేవిధంగా, కార్మిక శాఖ పరిధిలోని 63 ప్రభుత్వ ఏటీసీలు, 219 ప్రైవేట్ ఐటీఐలు కూడా ఈ వర్సిటీ పరిధిలోకి చేరనున్నాయి. ఈ సమగ్ర మార్పుల్లో భాగంగా, ఇప్పటివరకు పరిశ్రమల శాఖ కింద ఉన్న స్కిల్స్ యూనివర్సిటీని ఇకపై ఉన్నత విద్యాశాఖ పరిధిలోకి మారుస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.తెలంగాణ విద్యా కమిషన్ అందించిన 'విద్యా విధానం-2026' సిఫార్సులకు అనుగుణంగా ఈ ఏకీకృత వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నారు. దీంతోపాటు, ఇంటర్మీడియట్ స్థాయిలోని ఒకేషనల్ కోర్సులు, విదేశాల్లో ఉపాధి కల్పించే తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ (టీఓఎమ్‌సీఓఎమ్) కూడా ఈ నూతన వ్యవస్థలో భాగం కానున్నాయి. ఈ సంస్కరణల ద్వారా సిలబస్ రూపకల్పనలో పరిశ్రమల అవసరాలకు ప్రాధాన్యత లభిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.గత ఏడాది ఆగస్టులో పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్య విధానంలో ఈ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి దీనికి ఛాన్సలర్‌గా వ్యవహరిస్తుండగా, ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా బోర్డ్ ఆఫ్ గవర్నర్స్‌కు ఛైర్మన్‌గా ఉన్నారు. ప్రస్తుతం గచ్చిబౌలిలోని ట్రిపుల్ ఐటీ ప్రాంగణంలో తాత్కాలికంగా కార్యకలాపాలు సాగిస్తున్న ఈ వర్సిటీ కోసం, ఫ్యూచర్ సిటీలో 58 ఎకరాల్లో శాశ్వత ప్రాంగణాన్ని నిర్మిస్తున్నారు. ఈ అధికార బదిలీ, విలీన ప్రక్రియ పూర్తి కావడానికి సుమారు ఏడాది సమయం పట్టవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ మార్పులతో తెలంగాణ యువత అంతర్జాతీయ స్థాయి నైపుణ్యాలను సాధించేందుకు మార్గం సుగమం అవుతుంది.

# చమురు, గ్యాస్ సరఫరాపై ఉన్నత స్థాయి సమీక్ష

మొదటి పేజీ రువాయి

చూడటంపై ఈ సమావేశంలో ప్రధానంగా దృష్టి సారించారు. ఈ కీలక రంగాల్లో సరఫరా వ్యవస్థను నిరంతరాయంగా కొనసాగించడం, లాజిస్టిక్స్‌ను పటిష్టం చేయడం, పంపిణీ వ్యవస్థలను క్రమబద్ధీకరించడం వంటి అంశాలపై చర్చించారు. దేశ ఇంధన భద్రతను కాపాడేందుకు తీసుకుంటున్న చర్యలను అధికారులు ప్రధానికి వివరించారు. అంతర్జాతీయ మార్కెట్లలోని ఒడుదొడుకుల ప్రభావం వినియోగదారులు, పరిశ్రమలపై పడకుండా ప్రభుత్వం నిశితంగా గమనిస్తోందని ఉన్నతాధికారులు తెలిపారు. తగినన్ని నిల్వలను కొనసాగించేందుకు, సరఫరా గొలుసును బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు.ప్రపంచ ఇంధన వాణిజ్యంలో కీలకమైన హోర్ముజ్ జలసంధి వంటి సముద్ర మార్గాలకు అంతరాయం కలగవచ్చనే ఆందోళనల నేపథ్యంలో ఈ సమీక్ష ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ పరిణామాలపై ప్రధాని మోదీ ఒకరోజు ముందే ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజేష్కియాన్‌తో ఫోన్‌లో మాట్లాడారు. శాంతి, స్థిరత్వం అవసరాన్ని నొక్కిచెప్పడంతో పాటు, అంతర్జాతీయ నౌకాయాన మార్గాలను సురక్షితంగా ఉంచాల్సిన ప్రాముఖ్యతను ఆయన వివరించారు.మధ్యప్రాచ్యంపై ఆధారపడటాన్ని తగ్గించుకోవడంలో భాగంగా, భారతదేశం ఇప్పటికే తన చమురు దిగుమతులను అమెరికా, రష్యా, నైజీరియా వంటి దేశాల నుంచి పెంచుకుంది. ప్రస్తుతం మన చమురు దిగుమతుల్లో దాదాపు 70 శాతం గల్ఫ్ యేతర దేశాల నుంచే వస్తున్నాయని అధికారులు పేర్కొన్నారు. ఎల్‌పీజీ సరఫరాలో ఇబ్బందులు రాకుండా అమెరికా నుంచి కూడా దిగుమతులు చేసుకుంటున్నామని, వినియోగదారుల స్థాయిలో సరఫరాకు ఎలాంటి అంతరాయం లేదని వారు స్పష్టం చేశారు.

## బీహెచ్ఎల్ టౌన్‌షిప్‌లో
# 1000 సంవత్సరాల ప్రాచీన సోమనాథ జ్యోతిర్లింగ దర్శనం





**పటాన్‌చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 22 :** శ్రీ వెంకటేశ్వర ఆలయ సముదాయం (స్వటీసీ) మరియు ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భక్తిమయ రుద్రాభిషేక కార్యక్రమం పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని బీహెచ్ఎల్ టౌన్‌షిప్‌లోని శ్రీ వెంకటేశ్వర ఆలయ సముదాయం (స్వటీసీ) మరియు ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 1000 సంవత్సరాల ప్రాచీన సోమనాథ జ్యోతిర్లింగ దర్శనం, రుద్రాభిషేక కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

**ఆధ్యాత్మిక కార్యక్రమాలు శాంతి–సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తాయి: ఆదర్శ్ రెడ్డి**

ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ, ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం పెంపొందించేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని సోమనాథ జ్యోతిర్లింగ దర్శనం చేసుకుని ఆశీస్సులు పొందారు. మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి సహా ఇతరుల పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భారతి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, రామకృష్ణ, రఘునాథ్ రెడ్డి, భాస్కర్ ముదిరాజ్ మరియు ఇతరులు పాల్గొన్నారు.

## బీసీలను మోసం చేస్తున్న రేవంత్ ప్రభుత్వం : మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 22, యాదాద్రి భువనగిరి ప్రతినిధి :** ఆలేరు పట్టణంలోని దొంతిరి సోమిరెడ్డి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ హాజరై మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీలను మొదటి నుంచే మోసం చేస్తోందని ఆరోపించారు. బీసీల అభివృద్ధి కోసం లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయిస్తామని చెప్పిన ప్రభుత్వం ఆ హామీని నిలబెట్టుకోలేదన్నారు. సంవత్సరానికి రూ.20 వేల కోట్ల ఇస్తామని, బీసీలకు 40 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని ప్రకటించినప్పటికీ అమలు చేయలేదని విమర్శించారు. ఈ రిజర్వేషన్ అమలు అయితే విద్య, వైద్య, ఉద్యోగ రంగాల్లో బీసీలకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. డెడికేషన్ కమిషన్ ఏర్పాటు చేస్తామని చెప్పి జాతీయ స్థాయిలో కూడా ప్రతిపాదన తీసుకెళ్తామని హామీ ఇచ్చినా ఆచరణలోకి రాలేదన్నారు. బీసీ ప్రజాప్రతినిధులు, ముఖ్యంగా మంత్రులు, ఎమ్మెల్యేలు ఈ విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని సూచించారు. 42 శాతం రిజర్వేషన్ అమలు చేసిన తర్వాతే ఎన్నికలకు వెళ్తామని చెప్పినా, స్థానిక సంస్థల ఎన్నికలను ఆ హామీ లేకుండానే నిర్వహించారని విమర్శించారు.

## ప్రజలకు అందుబాటులో
# ఉండి పనిచేసినప్పుడే నాయకులకు గుర్తింపు

**- ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 22, యాదాద్రి భువనగిరి ప్రతినిధి :** యాదాద్రి డిసిసి అధ్యక్షులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అధ్యక్షతన జరిగిన డిసిసి ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, కార్యదర్శిల ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథులుగా టీపిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్సీ బోమ్మ మహేష్ కుమార్ గౌడ్, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ చామల మట్లాడుతు.... కేవలం పదవులను పొందడం గొప్పకాదని, ఆ పదవులకు న్యాయం చేస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేసినప్పుడే నిజమైన గుర్తింపు లభిస్తుందని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. బాధ్యతాయుతమైన నాయకత్వం కార్యకర్తలు, నాయకులకు పదవులు రావడం ముఖ్యం కాదు, ఆ పదవులను ఒక బాధ్యతగా స్వీకరించి ప్రజల్లోకి వెళ్లినప్పుడే మీకంటూ ఒక పేరు వస్తుందని సూచించారు. ప్రజా క్షేత్రంలో పని చేయండి భవిష్యత్తులో కూడా ప్రజల ఆదరణ పొందాలంటే నిరంతరం వారి మధ్య ఉండి పనిచేయాలని, అప్పుడే రెండోసారి గెలిచే అవకాశం ఉంటుందని నాయకులను ఉద్దేశించి అన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్, మహిళా కమిషన్ చైర్ పర్సన్ బండ్రు శోభారాణి, మున్సిపల్ చైర్మన్లు, జిల్లా స్థాయి నాయకులు మరియు పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు కృతజ్ఞతలు తెలిపిన వీఆర్ఏ లు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 22, యాదాద్రి భువనగిరి ప్రతినిధి :** 3,700 మంది వీఆర్ఏ ల కుటుంబాల తరపున రాష్ట్ర వీఆర్ఏ నాయకత్వం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ని కలిసి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. వీఆర్ఏ ల హక్కులు, ఉద్యోగ భద్రత, వారికి రావాల్సిన ఉద్యోగాలు మరియు వారి సమస్యల పరిష్కారం కోసం శాసన మండలిలో మల్లన్న మాట్లాడినందుకు వారు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. తమ సమస్యలను సభలో ప్రస్తావించి, ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లడం పట్ల ఆయన పట్ల కృతజ్ఞతాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వీఆర్ఏ రాష్ట్ర నాయకత్వం మాట్లాడుతూ, మల్లన్న ఇలాగే తమకు అండగా నిలిచి, వీఆర్ఏ ల హక్కుల కోసం నిరంతరం పోరాడాలని కోరారు. అలాగే మల్లన్న కి తమ పూర్తి మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు. వీఆర్ఏ ల సమస్యలు పూర్తిగా పరిష్కారం అయ్యే వరకు తమ తరుపున పోరాటం కొనసాగించాలని మల్లన్న కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వీఆర్ఏ వారసుల అధ్యక్షులు బీసం ఆంజనేయులు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు వనపర్తి కుమార్, నల్గొండ వెంకటేష్, జనగామ రాజు, నిజామాబాదు గంగమల్లు, భూపాలపల్లి హరీష్, మెదక్ అనిల్, సిద్దిపేట లక్ష్మణ్, మరియు వీఆర్ఏ వారసులు పాల్గొన్నారు.

## నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని
# రైతులు అవలంబించాలి : ఎ.డి.ఎ తాతారావు

**రబీలో ఆదర్శ రైతు డ్రోన్ వినియోగం కృషి విజ్ఞాన కేంద్రం వ్యవసాయశాఖ సహకారంతో**

**సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయంలో పెను మార్పులు గాదే నర్సిరెడ్డి**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 22, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం సోంపల్లి గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం గ్రామీణ అనుభవ కృషి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదర్శ రైతు గాదె నర్సిరెడ్డి నూతన సాంకేతిక పరిజ్ఞానం వైపు దృష్టి సారించినట్టు తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రం ప్రోత్సాహం, వ్యవసాయ శాఖ సహకారంతో రబీ పంట సాగులో గత కలెక్టర్ జితిస్ వి. పాటిల్ ఆధ్వర్యంలో నూతన సాంకేతిక పరిజ్ఞానం ద్వారా డ్రోన్ వినియోగించి విత్తనాలు వెదజల్లే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాగా బూర్గంపాడు మండలంలో మొదటిసారి డ్రోన్ వినియోగం రైతులను ఆశ్చర్యానికి గురిచేసింది. అప్పటి కలెక్టర్ జితిస్ వి. పాటిల్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో పాటు అదనపు ఆదాయం కలిగిన పంటలను సాగు చేయాలని సూచించారు. ఉదాహరణకు పామాయిల్, ములగా సాగు, కొర్రమీను, బాతులు, రైతు నేస్తాలుగా పిలవబడే పంటల వైపు దృష్టిసారించాలని అన్నారు.



అనంతరం కృషి విజ్ఞాన కేంద్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డైరెక్టర్ టి భరత్ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయంలో పెనుమార్పులు వచ్చినట్టు వ్యాఖ్యానించారు. డ్రోన్ వినియోగంతో విత్తనాలు వెదజల్లడమే కాకుండా గుళికలు, మందులు పిచికారి మొదలగు కార్యక్రమాలు చేయవచ్చని సూచించారు. అదేవిధంగా వ్యవసాయ శాఖ అధికారి ఏడిఏ తాతారావు మాట్లాడుతూ వ్యవసాయాంత్రీకరణ పెరగాలి, నాణ్యమైన ఉత్పత్తుల పెరగాలనీ సూచించి రాష్ట్ర ప్రభుత్వం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు 10 డ్రోన్లను మంజూరు చేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఆదర్శ రైతు మాట్లాడుతూ కలెక్టర్ సూచన మేరకు కృషి విజ్ఞాన కేంద్రం, వ్యవసాయ శాఖ సలహాలు సూచనలతో నూతన సాంకేతిక పరిజ్ఞానంతో మరియు అదనపు ఆదాయం కలిగిన పంటలను సాగుచేస్తూ అధిక దిగుబడులు, లాభాలు గడిస్తున్నట్టు తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 22, యాదాద్రి భువనగిరి ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఆలేరు నియోజకవర్గంలోని ఎనిమిది మండలాలకు చెందిన మొత్తం 326 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మట్లదుతు... ఆపదలో ఉన్న ప్రజలకు ప్రభుత్వం అండగా నిలుస్తూ సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నదని తెలిపారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, అవసరమైన వారికి తక్షణ సహాయం అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

# ప్రభుత్వ, దేవస్థానం భూముల ఆక్రమణదారుల ఆట కట్టించండి

**సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ప్రజాపంద డిమాండ్**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 22, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**

భద్రాచలం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆఫీసులో ముఖ్య కార్యకర్తల సమావేశంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ రాష్ట్ర నాయకులు కంచర్ల రంగారెడ్డి మాట్లాడుతూ భద్రాచలం దేవస్థానం, ప్రభుత్వ భూములను వివిధ పలుకుబడితో అన్యాక్రాంతం చేసిన పెద్దల ఆట కట్టించాలని వాటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని ఆయన అన్నారు. బ్రతుకుదిరి కోసం కూలినాలి చేసుకొని జీవించే వారి గుడిసెల జోలికి వెళ్ళవద్దని ఆయన అన్నారు. అలాగే ఈ ప్రాంతంలో ఆదివాసి గిరిజన చట్టాలు అమలవుతున్న లంచగొండి అధికారుల అండదండలతో జరుగుతున్న ఉల్లంఘలను అరికట్టాలని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఏ అభివృద్ధి పనులు జరగాలన్న పిసా చట్టం ప్రకారం అమలయ్య లాగా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని సహజ వనరులైన అడవులు, ఇసుక, నీరు, గాలి వంటి వాటి రక్షణకు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇచ్చట నిబంధనలను ఉల్లంఘించి అక్రమ పద్ధతులకు పాల్పడుతున్న వారు ఎంతటి పెద్దలైనా కఠిన చర్యలు తీసుకోవాలని లేనియెడల ప్రత్యక్ష కార్యాచరణకు దిగవలసి వస్తుందని కూడా ఆయన ప్రభుత్వ అధికారులను ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ నాయకులు సాయన్న, మునిగేలా శివ ప్రశాంత్, మడకం దేవయ్య, మడివి జోగయ్య తదితరులు పాల్గొన్నారు.



# మల్లాపూర్ గ్రామంలో చెరువుకు ప్రత్యేక పూజలు చెసిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 22, యాదాద్రి భువనగిరి ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మల్లాపూర్ గ్రామంలో చెరువు నిండి అలుగు పోస్తుండటం తో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చెరువుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మల్లన్న సాగర్ నుండి నీటిని విడుదల చేయడంతో మల్లాపూర్ చెరువు జలకళ తో కళకళలాడుతుండగా గ్రామ ప్రజలతో కలిసి ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ... మల్లన్న సాగర్ జలాలతో ఆలేరు నియోజకవర్గం సస్యశ్యామలం అవుతుందని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి చెరువునూ నింపి రైతులకు సాగునీరు అందించడం తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఎన్నో సంవత్సరాలుగా నీటి కోసం ఎదురుచూసిన రైతులకు ఇది శు భసూచకమని అన్నారు. ఆలేరు నియోజకవర్గాన్ని పూర్తిగా సస్యశ్యామలం చేసి రైతుల జీవితాల్లో వెలుగులు నింపడమే తమ సంకల్పమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. చెరువులు నిండితే పంటలు పండుతాయి, రైతు ఆనందంగా ఉంటాడు, గ్రామాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు

# ఏప్రిల్ 2న హనుమాన్ విజయోత్సవ శోభాయాత్ర, పోస్టర్ ఆవిష్కరణ



**హైదరాబాద్ పల్స్ న్యూస్,**
మార్చి 22, రాజపేట: మండల కేంద్రమైన రాజపేట పట్టణంలో విశ్వ హిందూపరిషత్ ,బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 2 గురువారం రోజున హనుమాన్ విజయోత్సవ శోభాయాత్ర సందర్భంగా పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోయ మధు, విశ్వహిందు పరిషత్ మండల అధ్యక్షులు భోగ జ్ఞానేందర్,బజరంగ్ దళ్ మండల సంయోజక్ సట్టు రవీందర్,దాచపల్లి రాజు,సట్టు తిరుమలేష్,మేకల రమేష్, ఎర్రగోకుల జశ్వంత్,గుర్రం నర్సిములు,ఆడెపు గణేష్,మార్క శివ,చిగుళ్ళబీరయ్య,వేణు,సంజీవరెడ్డి,నవీన్,చిన్న,పరుశురాం గ్రామస్థులు, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# తాడ్‌బండ్ వీరాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన మెదక్ ఎంపీ



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 22, హైదరాబాద్ :** ఆదివారం నాడు హైదరాబాద్ లోని తాడ్‌బండ్‌లో ఉన్న వీరాంజనేయ స్వామి ఆలయంలో మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామివారిని దర్శించుకుని, దేశ ప్రజల శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేశారు. తాడ్‌బండ్‌లోని ప్రసిద్ధ వీరాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్న భక్తులు, దేశం మరియు ప్రజల శ్రేయస్సు కోసం ప్రత్యేకంగా ప్రార్థనలు చేశారు. ఆలయ పూజారులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి, భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు స్వామివారి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్శన భక్తి, ఆధ్యాత్మికతను పెంపొందించేలా సాగింది. స్వామివారి దర్శనం కోసం అనేకమంది భక్తులు ఆలయానికి తరలివచ్చారు. మొత్తం కార్యక్రమం భక్తిభావంతో, శాంతియుతంగా ముగిసింది.

## మోతే గ్రామంలో ఇసుక దందాకు

# అడ్డుకట్ట వేయలేని అధికారులు?

### డంప్/యార్డ్స్/గా మారిన పొలాలు

### పోలీస్, మైనింగ్, రెవెన్యూ మౌనం మోతె గోదావరి ఇసుక మాయం

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 22, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :** బూర్గంపహాడ్ మండలంలోని మోతె పట్టినగర్ పరిధిలో ఇసుక మాఫియా ప్రకృతి సంపదను దోచుకునే దిశగా బహిరంగంగా నడుస్తోందని స్థానిక గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గోదావరి నుంచి చట్టరీతి లేకుండా సేకరించే ఇసుకతోపాటు, పొలాలు, రోడ్డు పక్కల పాకలు, ఫారెస్ట్ ల్యాండ్లు, తుమ్మలలో కూడా ఇసుకను డంపింగ్ చేసి తర్వాత వివిధ ప్రాంతాలకు తరలిస్తున్నారని ప్రజలు చెబుతున్నారు. ఇసుకను రాత్రి సమయంలో ట్రాక్టర్లు, లారీల ద్వారా గుట్టుచప్పుడు కాకుండా తరలించి, పొలాల మధ్యలోని పాకలు, రోడ్డు పక్కనున్న ఖాళీ పొలాలు, అటవీ ప్రాంతాల సరిహద్దుల్లో డంపింగ్ యార్డులుగా మార్చేసి భారీ మొత్తంలో నిల్వ చేసుకుంటున్నారని గ్రామస్తులు వివరిస్తున్నారు. ఈ ఇసుక అశ్వాపురం మండలం ఇది కూడా రవాణా అవుతున్నట్టు స్థానికులు చెప్తున్నారు. ఈ విధంగా నిల్వ చేసిన ఇసుకను రాత్రి రాత్రిలోనే లేదా కుదిరితే పగలు సమయంలో కూడా భారీ లారీల్లో లోడ్ చేసి సరకు ప్రాంతాలకు తరలిస్తున్నారని, దీని వల్ల లక్షల రూపాయల అనధికార లాభం సాధిస్తున్నారని ప్రజలు చెబుతున్నారు . ప్రధాన రహదారి వెంబడి పాకలలో, పొలాల మధ్యలో, ఫారెస్ట్ ల్యాండ్ సరిహద్దుల్లో ఎలాంటి గుట్టుచప్పుడు లేకుండా రోజురోజుకూ ట్రాక్టర్లు, లారీలు నిరంతరం తిరుగుతున్నట్లు గ్రామస్తులు చెబుతున్నారు. అయినప్పటికీ పోలీస్, మైనింగ్, రెవెన్యూ అధికారులు ఈ కదలికలను పట్టించుకోకపోవడంపై ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గోదావరి నుంచి తీసుకురాబడిన ఇసుక పొలాల మధ్యలో, రోడ్డు పక్క పాకలు, ఫారెస్ట్ ల్యాండ్ సరిహద్దుల్లో ఉన్న తుమ్మలలో కూడా డంపింగ్ అయ్యేలా ఏర్పాట్లు చేస్తున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. ప్రకృతి సంపదను దోచుకుని, ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్న ఈ ఇసుక అక్రమ రవాణాను కఠినంగా అరికట్టాలి అంటూ ఉన్నత అధికారుల మీద ఒత్తిడి పెంచుతున్నారు. మోతె పరిధిలో ఇప్పుడు ఇసుక మాఫియాకు “సేఫ్ జోన్”గా మారిపోయిందని ప్రజలు చెబుతున్నారు. బూర్గంపాడు మండలంలో ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతోందనే నేపథ్యంలో ఈ ప్రాంతం ప్రత్యేక టార్గెట్‌గా మారింది. మాఫియా వ్యూహం మరింత కఠినంగా మార్చుకున్నట్లు కూడా ప్రజలు గుర్తిస్తున్నారు. లారీలకు నెంబర్ ప్లేట్లు లేకుండా అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్నారని, ఇలా రహస్యంగా నడుస్తున్న ఆపరేషన్‌లు అధికారుల దృష్టిని తప్పించుకునేలా ప్లాన్ చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు . “వడ్డించేవాడు మనోడు అయితే ఎక్కడున్నా మనకు కొదవ ఉండదు” అన్నట్లుగా అధికారం చేతిలో ఉంటే పగలురాత్రి తేడా లేకుండా అక్రమార్కులకు ఆర్థిక ప్రయోజనం కల్పిస్తున్నారని ప్రజల్లో నిరసన బలంగా ఉంది. ముందుగా వాగుల నుంచి ట్రాక్టర్ల ద్వారా గుట్టుచప్పుడు కాకుండా రాత్రికి రాత్రే ఇసుకను తరలిస్తున్నారని, “శివుడాజ్ఞ లేనిదే చీమైన కుట్టదంటారు” అన్నట్లుగా అధికారుల అండదండ లేకుండా ఇంత బహిరంగంగా అక్రమ రవాణా ఎలా కొనసాగుతుందనే ప్రశ్న ప్రజల్లో బలంగా మాట్లాడుతోంది. ఇంతకీ మైనింగ్ అధికారులు సీజ్ చేసిన ఇసుకను కూడా మాఫియాదారులు ఎలా తీసుకువెళుతున్నారని ప్రశ్నిస్తున్నారు. ఆ ఇసుకను అక్కడి నుంచి రాత్రికి రాత్రే లేదా పగలు సమయంలో భారీ లారీల్లో లోడ్ చేసి సరకు ప్రాంతాలకు తరలిస్తున్నారని, ఇంత బహిరంగంగా ట్రాక్టర్లు, లారీలు తిరుగుతున్నా ఏ అధికారి కూడా అటువైపు కన్నెత్తి చూడడం లేదని ప్రజలు వాపోతున్నారు. ఎలాంటి రికార్డులు లేకుండా కట్టడాలకు కావాల్సిన ఇసుకను గ్రామంలోని వీధుల మీదుగా ట్రాక్టర్లు, లారీల ద్వారా రరామణగా తరలిస్తున్నారని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చిన్న కట్టడం నుంచి పెద్ద ఇళ్ల నిర్మాణాల వరకు ఎక్కడికీ ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక వస్తోందని, దీని వల్ల ప్రకృతి సంపద మాత్రమే కాదు, రోడ్డు మార్గాల పరిస్థితి కూడా దిగజారిపోతోందని స్థానికులు చెబుతున్నారు. గ్రామ జనాలు ఏమాత్రం ప్రశ్న వేసినా అక్కడున్న మాఫియా దారులు ఎదురు దెబ్బ తీసుకురావడంతో ప్రజలు భయంతో ఉన్నట్లు గ్రామస్తులు చెబుతున్నారు. ఇంత పెద్ద ఎత్తున పర్మిషన్ లేని ఇసుక రవాణా గ్రామంలో కూడా జరుగుతున్నా దానిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం స్పష్టంగా అధికారుల మౌనంతోనే సాధ్యమవుతోందని గ్రామస్తులు ఘాటుగా ఆరోపిస్తున్నారు.



# పేద వృద్ధుల జీవితాల్లో కాంతిని నింపుతున్న “సేవ్ ది ఓల్డ్ పూర్“ టీం

### 10 నెలల్లో 65 కార్యక్రమాలు విజయవంతం చేసిన “టిశీ“

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 22, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సామాజిక సేవల్లో కొత్త అధ్యాయం రాస్తున్న ‘సేవ్ ది ఓల్డ్ పూర్‘ టీం, ఆర్థిక ఇబ్బందులు, సామాజిక అలక్ష్యంతో ఒంటరిగా మిగిలిన పేద వృద్ధుల జీవితాల్లో కాంతిని నింపుతోంది. ప్రతి నెల సుమారు 2000 రూపాయలతో నిత్యావసరాలు, మంచి ఆహారం, వస్త్రాలు వంటి సహాయాలు అందించడం ద్వారా వారికి మానసిక చేయూత, ఆర్థిక సహకారం అందిస్తున్నారు. 2025 మే నెలలో కేవలం 20 మందితో ఈ ఉన్నత ఆలోచనతో మొదలైన టీం, కాలక్రమేణా 35కి పైగా గ్రామాల నుంచి 350 మందికి పైగా అంకితభావ సభ్యులను చేర్చుకుంది. ఈ వేగవంతమైన విస్తరణ జిల్లా ప్రజల్లోని సామాజిక బాధ్యతా భావాన్ని సూచిస్తోంది.గత 10 నెలల్లో టీం చేతిలో 65కి పైగా సహాయ కార్యక్రమాలు విజయవంతంగా పూర్తయ్యాయి. ఇవి కేవలం సంఖ్యలు మాత్రమే కాదు, ప్రతి ఒక్కటి వెనుక ఒంటరి వృద్ధుల జీవితాల్లో సృష్టించిన మార్పు. టీం సభ్యులు తమ సంపాదనలో 100, 200, 500 రూపాయలు లేదా తమ సామర్థ్యానికి తగిన మొత్తాన్ని ప్రతి నెల టీమ్‌కు ఇవ్వడం ద్వారా మొత్తం నిధులు సమీకరిస్తున్నారు. ఈ స్వచ్ఛమైన, పారదర్శక పద్ధతి టీం విశ్వసనీయతను మరింత పెంచింది. దుమ్ముగూడెం, బూర్గంపహాడ్ మండలాల్లో ప్రధానంగా, అలాగే చుట్టుపక్కల అనేక గ్రామాల్లో ఇప్పటివరకు సహాయాలు అందించారు. ఉదాహరణకు, ఒక గ్రామంలో ఎటువంటి ఆసరా లేకుండా ఒంటరిగా ఉన్న 75 ఏళ్ల వృద్ధుడికి బియ్యం, గోధుమలు, దుస్తులు అందించి, అతనికి అన్ని విధాలుగా సహాయపడుతున్నారు.సామాజిక బాధ్యత, పేదలు, వృద్ధుల పట్ల దయాభావం కలిగి ఉండాలనే దృక్పథంతో పనిచేస్తున్న ఈ టీం, ఏదైనా గ్రామంలో ఒంటరి వృద్ధుల సమాచారం వస్తే వెంటనే చర్య తీసుకుంటుంది. స్థానికులు, స్వచ్ఛందకర్తల నుంచి వచ్చే సమాచారం ఆధారంగా వారి ఇంటి వద్దే వెళ్లి స్థితిగతులు పరిశీలిస్తారు. అవసరమైతే వైద్య సహాయం కూడా అందిస్తారు. ఈ వేగవంతమైన స్పందన వల్ల జిల్లా వ్యాప్తంగా టీం గురించి మంచి పేరు వ్యాపించింది. ప్రజలు తమ గ్రామాల్లోని అవసరవారులను స్వయంగా సూచిస్తూ, టీమ్‌లో చేరాలని ముందుకు వస్తున్నారు. ఈ ప్రయత్నాలు గ్రామీణ భారతదేశంలో స్థానిక స్వయప్రయత్నాల శక్తిని చూపిస్తున్నాయి. ప్రభుత్వ స్కీములకు పాత్ర కాని లేదా వాటి ద్వారా సరిగ్గా సహాయం రాని వారికి ఇలాంటి టీమ్‌లు నిజమైన మార్గదర్శకాలవుతున్నాయి. ‘సేవ్ ది ఓల్డ్ పూర్‘ మాదిరిగా ఇలాంటి సంస్థలు ఎక్కువగా ఏర్పడితే, గ్రామీణ ప్రాంతాల్లో వృద్ధులు, పేదల సంక్షేమం మరింత మెరుగ్గా జరుగుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. టీంలో చేరాలనుకునేవారు లేదా తమ ప్రాంతంలో అవసరవారుల సమాచారం అందించాలనుకునేవారు ప్రేమ్ కుమార్ ను సంప్రదించవచ్చు. మీ సహాయంతో ఈ సేవలు మరింత విస్తరిస్తాయని టీం ఆశిస్తోంది.



## రాజపేట మండలంలోని అన్ని

# చెరువులు నింపి పంటలు కాపాడాలి : సిపిఐ చిగుళ్ల లింగం

### ఎన్నికల ముందు ఇచ్చిన హామీని ఎమ్మెల్యే అయ్యాక మార్చిపాయినా బీర్ల ఐలయ్య : సిపిఐ

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 22, యాదాద్రి భువనగిరి ప్రతినిధి :** రాజపేట సాగునీరు లేక పొలాలు ఎండుతున్నాయని ప్రభుత్వం పట్టింపు లేకుండా వ్యవహరిస్తుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిగుళ్ల లింగం ఆవేదన వ్యక్తం చేశారు ఆదివారం మండలంలోని బొందుగుల గ్రామంలో ఎండిన పొలాలను పరిశీలించారు. చిగుళ్ల లింగం మాట్లాడుతూ రాజపేట మండలంలో సింగారం రెడ్డి చెరువు ను నింపి అన్ని గ్రామాల కాలువల ద్వారా చెరువులు నింపి పంట పొలాలను ఎండిపోయిన రైతులను కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బొందుగుల గ్రామంలో మర్ల నాగరాజ్ అనే కవులు రైతు కాలే లక్ష్మి దగ్గర నాలుగు ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని వరి పొలం పెట్టాడని, పంట చేతికి వచ్చే సమయానికి బోరు బావి పూర్తిగా ఎండిపోయి నీళ్లు ఎండిపోతున్న పొలాన్ని చూసి కౌలు రైతు నాగరాజు లబోదిబోమంటున్నాడు అన్నారు.ఏమి తోచక పంటను కాపాడడానికి ట్రాక్టర్ ట్యాంకర్ తో నీళ్లను తెచ్చి పొలాన్ని పది రోజుల నుండి కాపాడుకుంటున్నాడన్నారు . ఇప్పటికీ నాలుగు ఎకరాల పెట్టుబడికి లక్ష రూపాయలు అప్పు చేయగా ఇప్పుడు వరిని కాపాడుకోడానికి ట్యాంకరుకు రోజుకు 1500 రూపాయలు ఖర్చు చేస్తున్నాడని, ఇంకా నెల రోజులు పొలం పారాలి ఇప్పుడు ఆ రైతు నెత్తికి చేతులు పెట్టి ఏమి చేయలేని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఇలాంటి రైతులు ఎంతోమంది ట్యాంకర్ల ద్వారా పంట పొలాలను కాపాడుకుంటున్నారు ప్రభుత్వం స్పందించి చెరువులను నింపి రైతులను ఆదుకోవాలని కోరారు. ఎండిపోయిన పొలాలకు నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు బీర్ల ఐలయ్య ఇచ్చిన హామీ మేరకు చెరువులు నింపి హామీ నిలబెట్టుకోవాలని గుర్తు చేశారు. 8 కిలోమీటర్లు సొంత నిధులతో కాల్వ తవ్వించి రాజపేట మండలంలో చెరువులు నింపుతామని చెప్పి రెండేళ్లు దాటినా పట్టింపు లేకుండా వ్యవహరించడం విచారకరమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి మూలపోచయ్య, బొందుగుల నేతలు గొల్లూరు రాములు, గ్రామ శాఖ కార్యదర్శి రైతులు పాల్గొన్నారు.



# షాద్‌నగర్‌లో దారుణ హత్య: తల్లి మృతదేహం వద్ద రాత్రంతా చిన్నారి రోదన

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 22, రంగారెడ్డి :**
రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పరిధిలో దారుణ హత్య చోటుచేసుకుంది. తల్లి మృతదేహం వద్ద మూడేళ్ల చిన్నారి రాత్రంతా ఏడుస్తూ గడపడం స్థానికంగా విషాదం నింపింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. రంగారెడ్డిగూడకు చెందిన పోతుల శోభారాణి (30) అనే మహిళను ఆమె భర్త రాజు శనివారం రాత్రి హత్య చేసినట్లు ఆరోపణలున్నాయి. కుటుంబ కలహాల నేపథ్యంలో శోభారాణి తన భర్తను విడిచి తల్లిగారింటికి చేరింది. ఈ క్రమంలో వివాహేతర సంబంధం కలిగి ఉన్న నర్సింహులు ఆమెను వివాహం చేసుకోవడానికి ప్రయత్నించినట్లు సమాచారం. ఆగ్రహంతో రాజు, శోభారాణిని హత్య చేసి, మృతదేహాన్ని రంగారెడ్డిగూడ-తంగడపల్లి రహదారిలోని చెట్ల పొదల్లో పడేశాడు. ఆదివారం ఉదయం పొలాలకు వెళ్లిన రైతు మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించాడు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. నిందితుడు రాజు కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. ఈ ఘటనపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. ఈ కేసులో అత్యంత హృదయ విదారకమైన విషయం ఏమిటంటే, మృతురాలి మూడేళ్ల చిన్నారి తల్లి మృతదేహం వద్ద రాత్రంతా ఏడుస్తూ గడపడం. ఈ దృశ్యం చూసిన గ్రామస్తులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు.




# ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరిన భవాని

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 22, నారాయణఖేడ్:**
హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో జరిగిన కార్యక్రమంలో పెద్ద శంకరంపేట్ పట్టణానికి చెందిన మాజీ మెదక్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అవుసుల భవాని నరసింహాచారి మళ్లీ కాంగ్రెస్ పార్టీలో చేరారు. జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆమెకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా అవుసుల భవాని నరసింహాచారి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ దేశానికి మరియు రాష్ట్రానికి ఎన్నో దశాబ్దాలుగా సేవలందించిన గొప్ప చరిత్ర కలిగిన పార్టీ అని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం, పేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసిన పార్టీగా కాంగ్రెస్‌కు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. అదే స్ఫూర్తితో తాను తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. ఇకపై పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని, గ్రామ స్థాయి నుంచి ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె స్పష్టం చేశారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా పనిచేస్తూ, పార్టీ అభివృద్ధి మరియు ప్రజా సేవలను ముందుకు తీసుకెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు,



కార్యకర్తలు పాల్గొని అవుసుల భవాని నరసింహాచారికి శుభాకాంక్షలు తెలిపారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదోడికి గొప్ప వరం

## గ్రామ సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా ఆధ్వర్యంలో తదితరులకు చెక్కులు అందజేత



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 22, షాద్నగర్ :**
కొత్తూరు మండలంలోని గూడూరు గ్రామపంచాయతీ కి చెందిన పలువురు అర్హులైన లబ్ధిదారులకు నేడు గ్రామ పంచాయతీ సర్పంచ్ ఉప్పల దయానంద గుప్త ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వడ్ల గోపాల్ 60000/-మైలారం స్వరూప 58000/-మల్కాపురం మల్లేష్ 30000/-మీసాల అమృత 20,000/-చెక్కులను అందజేసిన అనంతరం.. సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో నిరుపేదలకు అన్ని విధాలుగా మంచే జరుగుతుందని మరియు స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేయూతతోనే ఇదంతా సాధ్యమవుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు సిద్దు గౌడ్, గట్టు చంద్రయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాసారం రాజు, ఉపాధ్యక్షుడు మోడీ శేఖర్, గేటు బాలయ్య గుండు కూమార్, మైలారం పెద్ద జంగయ్య, మధుసూదన్ రెడ్డి,మైలారం విశాల్, మల్లేష్, రాఘవేందర్ గౌడ్, కూమార్, తదితరులు పాల్గొన్నారు.




# జై భీమ్ ఆదర్శ యూత్ కమిటీ ఎన్నిక



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 22, యాదాద్రి భువనగిరి ప్రతినిధి :**
రాజపేట మండలం పాముకుంట గ్రామంలో జై భీమ్ ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పట్నం గణేష్, జనరల్ సెక్రటరీ గా రఘుపతి, మోజేష్ ఉపాధ్యక్షుడుగా బి.కర్ణాకర్, డి.బాబు, జెయింట్ సెక్రెటరీ గా జీ.దానిల్, ఆర్.దినాకర్, కోశాధికారు గా బి.శేఖర్, ఉపకోశధికారీ గా ఆర్.ఏసు, ఆర్గనైజర్ సెక్రెటరీ గా జీ.సన్నీ లను ఎన్నుకున్నారు.

# శ్రీ వాసవి మాత పారాయణంలో రాజపేట ఆర్యవైశ్య మహిళలు


## గిన్నిస్ రికార్డు నమోదు పట్ల సంతోషం




**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 22, యాదాద్రి భువనగిరి ప్రతినిధి :** రాజపేట మండల కేంద్రానికి చెందిన ఆర్యవైశ్య మహిళలు హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ఆదివారం జరిగిన శ్రీ వాసవి మాత సామూహిక పారాయణ కార్యక్రమంలో పాల్గొన్నారు. రికార్డ్ స్థాయిలో ఆర్యవైశ్య మహిళలు ఒకే చోట శ్రీ వాసవి మాత పారాయణం చేయడం పట్ల సంతోషంగా ఉందని గిన్నిస్ రికార్డులో నమోదు కావడం తాము కూడా భాగస్వామ్యం కావడంతో ఎంతో గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బుడమ పద్మ, నాళ్ల పద్మ, ఇమ్మడి శ్రీదేవి, నంగునూరి రితిక, నంగునూరు ప్రణవి, బెజుగం స్వప్న, ఇమ్మడి రమ, పెద్ది సంతోషిని, బెజుగం రాజేశ్వరి, ఉప్పల స్వప్న తదితరులు ఉన్నారు.

హైదరాబాద్ పల్స్
జాతీయ తెలుగు దినపత్రిక

# మల్లేశం ఆకస్మిక మృతి.. కుటుంబాన్ని పరామర్శించిన భిక్షపతి



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 22, రాయికోడ్ :**
ఆందోల్ నియోజకవర్గం పరిధిలోని రాయికోడ్ గ్రామ సర్పంచ్ బాలమొల్ల తుకారం సోదరుడు బాలమొల్ల మల్లేశం హఠాత్తుగా మరణించడం స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ విషాద వార్త తెలుసుకున్న మాజీ కార్పొరేషన్ చైర్మన్ మఠం భిక్షపతి ఆదివారం స్వయంగా మల్లేశం నివాసానికి చేరుకుని, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మల్లేశం కుటుంబ సభ్యులను పరామర్శించిన భిక్షపతి, వారికి ధైర్యం చెప్పి ఆత్మస్థైర్యాన్ని కల్పించారు. ఇలాంటి క్లిష్ట సమయంలో కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాయిపల్లి సర్పంచ్ బస్వరాజ్, ఔరంగానగర్ మాజీ సర్పంచ్ నాగార్జున, పవన్, మల్లు, రాయికోడ్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మల్లేశం, మొట్లకుంట సంగమేశ్వర్‌తో పాటు పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొని మల్లేశం మరణంపై తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు

# మేరా యువభారత్ సహకారంతో ఆలేరులో యూత్ డెవలప్మెంట్ ప్రోగ్రాం కార్యక్రమం






**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 22, యాదాద్రి భువనగిరి ప్రతినిధి :** ఆలేరు పట్టణంలో మేరా యువభారత్ నల్గొండ వారి సహకారంతో ఫ్రెండ్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో యూత్ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో బాగాంగా ప్రపంచ మంచినీటి పొదుపు దినోత్సవం, స్వచ్ఛభారత్, స్వతంత్ర అమరవీరుల స్మారక దినోత్సవం పలు కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు ఆలేరు మండలంలో పది యువజన సంఘాలకు సంఘాలకు స్పోర్ట్స్ మెటీరియల్ అందించడం జరిగింది. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొని శ్రమదానం చేశారు. యువత సామాజిక సేవ చేయడంలో ముందుండాలని పిలుపునిచ్చారు. స్వతంత్ర సమరయోధుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని యువత మంచి కార్యక్రమాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేరా యువభారత్ - నల్గొండ జిల్లా అధికారి రాజేష్, యాదగిరి, సందీప్ నాయక్ పాల్గొని యువత సామాజిక సేవ కార్యక్రమంలో ముందు ఉండాలని వారి సహకారం ఆలేరు మండల యువతకు ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మహిళా కార్పొరేషన్ శ్రీమతి బంద్రు శోభారాణి, ఆలేరు మున్సిపల్ చైర్మన్ శ్రీమతి బీజని బాలమణి భాస్కర్, పిసిసి సెక్రెటరీ జనగాం ఉపేందర్ రెడ్డి, ఆలేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొండరాజు వెంకటేశ్వర్ రావు, పార్టీ నాయకులు, పెద్దలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షత వహించిన పూల నాగయ్య వివిధ క్రీడలలో రాణించిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేసారు. ఈ కార్యక్రమంలో మండల యువజన సంఘాల సమితి అధ్యక్షుడు తాళ్లపల్లి మహేష్, మెగా సుభాష్ యూత్ అధ్యక్షుడు పూల శ్రవణ్ కుమార్, బజరంగ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు సాయి, సంతోష్ యూత్ అధ్యక్షుడు రంజిత్, తిలక్ యూత్ అధ్యక్షుడు భాను, రామ్ శివాజీ యూత్ సభ్యులు, వివిధ గ్రామాల యువజన సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## శనగల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 22, ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని బీట్ మార్కెట్లో మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో నిర్వహించే శనగల కొనుగోలు కేంద్రాన్ని సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దహెగాం మండలం కర్జి, గిరివెల్లి ప్రాంతాల్లో దాదాపు వెయ్యి క్వింటాళ్ల శనగల ఉత్పత్తి జరిగిందని రైతుల ద్వారా తెలుసుకొని తాను మార్క్ ఫెడ్ అధికారులతో మాట్లాడి శనగల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయించడం జరిగిందని, శనగలు పండించిన రైతులు ఈ కొనుగోలు కేంద్రాన్ని ఉపయోగించుకుని పూర్తి మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జిల్లా అధికారి వెంకటి, మార్కెట్ కమిటి చైర్మన్ సిద్ధల దేవయ్య, జిల్లా మార్కెటింగ్ అధికారి అష్ఫాక్, ఏడిఏ మనోహర్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ సామ్యూల్, మండల వ్యవసాయ శాఖ అధికారులు ప్రేమలత, కార్తీష, ఏఈఓలు దుర్గా భవానీ, సృజన, శ్రీనివాస్, పీఏసీఎస్ కార్యదర్శి సతీష్ గౌడ్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అందరికీ ఆదర్శంగా నిలిచిన లోక కుటుంబ సభ్యుల బలగం



**హైద్రాబాద్ పల్స్ న్యూస్,మార్చి 22, రాజాపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన లోక వెంకటయ్య అనసూయ పుణ్య దంపతులకు మొత్తం ఏడుగురు సంతానం ఐదుగురు కుమారులు ఇద్దరు కుమార్తెలు, కొడుకులు కోడండ్లు, లోక కృష్ణమూర్తి రాజ్యలక్ష్మి , నరసింహులు పద్మ, రాములు సుభద్ర,మల్లేశం మీనా రాణి ,విట్టల్ ఉపేంద్ర, కూతుర్లు అల్లుళ్లు, కర్నాటి నరసయ్య లక్ష్మి, పుట్ట నరసింహులు పద్మ, వీరందరికీ కలిగిన సంతానం తో కొడుకులు కోడండ్లు అల్లుళ్ళు బిడ్డలు మనమండ్లు మనుమరాలు అందరు కలిస్తే 60 మందికి పైగే ఉంటారు వీరందరూ సమిష్టిగా తెలుగు నూతన శ్రీ పరాభవ నామ సంవత్సరం ఉగాది పండుగ పర్వదినాన్ని పునస్కరించుకొని అందరూ సమిష్టిగా కలిసి వనభోజనాలకు వెళ్లారు అక్కడనే వంట వార్పు చేసి అందరు కలిసి వనభోజనాలు చేశారు, వారి చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ చిన్న పెద్ద తారతమ్యం లేకుండా పిల్లలతో అందరూ సరదాగా ఆటపాటలతో రోజంతా ఆనందంగా గడిపారు , వీరి ఐకమత్యాన్ని చూసిన గ్రామస్తులు పలువురు ప్రజాప్రతినిధులు లోక కుటుంబ సభ్యుల బలగం ని అభినందించారు,

## ఇంజ నరేష్ కు కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా నియామక పత్రం అందచేసిన టీపిసిసి అధ్యక్షులు



**హైదరాబాద్ పల్స్ న్యూస్,మార్చి 22, రాజపేట:** ఆదివారం రోజున భువనగిరిలో జరిగిన జిల్లా కాంగ్రెస్ పార్టీ సమావేశంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఇంజ నరేష్ కు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు కంభం అనిల్ కుమార్ రెడ్డి, మందుల సామేల్, మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి హాజరై ఇంజ నరేష్ ను ప్రమాణస్వీకారం చేయించి నియామక పత్రాన్ని అందజేశారు. నాయకులు ఇంజ నరేష్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

### పేదలకు బుల్డోజర్లు.. ఒవైసీకి కంఫర్ట్ జోన్లా?..


# హైడ్రా తీరుపై బండి సంజయ్ ఫైర్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 22, రంగరెడ్డి బ్యూరో:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ధ్వంధ్వ వైఖరితో వ్యవహరిస్తోందని కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శించారు. హైడ్రా పేరుతో పేదల ఇళ్లను కూల్చివేస్తూ ఎంఐఎం పార్టీకి చెందిన నేతల ఆక్రమణలను మాత్రం వదిలేస్తోందని ధ్వజమెత్తారు. తాజాగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఓ న్యూస్ చానల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూ క్లిప్పింగ్ ను తన ఎక్స్ ఖాతాలో షేర్ చేసిన బండి సంజయ్ ఈ ఇంటర్వ్యూలో రంగనాథ్ చేసిన వ్యాఖ్యలపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీ గరీంబోంకో హటావో-ఒవైసీకి బచావో అన్న చందంగా వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. పేదల కోసం బఫర్ జోన్లు, ఒవైసీ కోసం కంఫర్ట్ జోన్లు, పేదలకు ఫుల్ ట్యాంక్ లెవల్, ఒవైసీకి మాత్రం ఫుల్ థ్యాంక్ లేవల్ అనేలా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ లాజిక్ ఎలా ఉందంటే విద్యార్థులు అక్రమ కాలేజీలో చదివితే అది సామాజిక కోణం, అదే పేదల ఇళ్లు మాత్రం ఆక్రమణలు అంటూ కూల్చేస్తున్నారని దుయ్యబట్టారు. అధికారిక లెక్కల ప్రకారం దాదాపు 200లకు పైగా పేద కుటుంబాల ఇళ్లపైకి మెరుపు వేగంతో కదిలిన హైడ్రా బుల్డోజర్లు సల్కం చెరువు ఎఫ్‌టీఎల్ లో ఉన్న ఓవైపీ కాలేజీ విషంలో మాత్రం జాప్యం చేస్తోందన్నారు. ప్రధాని మోడీ పీఎంఏవై ద్వారా పేదలకు గౌరవప్రదమైన నివాసాలు నిర్మిస్తుంటే కాంగ్రెస్ మాత్రం బుల్డోజర్లను పంపిస్తోందని విమర్శించారు. చట్టం రజాకార్ వారసుల కోసం వంగి, పేదలపై మాత్రం విరుచుకుపడితే అ దిపాలన కాదని బలహీనమైన సమర్ధన మాత్రమేనని విమర్శించారు.

## భద్రతా కారణాల రీత్యా.. పాప్ స్టార్ షకీరా భారత కచేరీలు వాయిదా

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 22 :**
ప్రముఖ అంతర్జాతీయ పాప్ స్టార్ షకీరా భారత పర్యటన వాయిదా పడింది. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో భద్రతా కారణాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. ప్రపంచవ్యాప్తంగా అభిమానులను కలిగి ఉన్న షకీరా, ఏప్రిల్ 10, 11 తేదీల్లో ముంబైలో, 15వ తేదీన ఢిల్లీలో ప్రదర్శనలు ఇవ్వాల్సి ఉంది. ఈ కచేరీల కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే, ప్రస్తుత భౌగోళిక రాజకీయ పరిస్థితులు, ముఖ్యంగా పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ వాతావరణం కారణంగా, కళాకారిణి మరియు ప్రేక్షకుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ కచేరీలను వాయిదా వేస్తున్నట్లు నిర్వాహకులు స్పష్టం చేశారు. టికెట్లు కొనుగోలు చేసిన వారికి పూర్తి మొత్తాన్ని 5 నుండి 7 పని దినాలలో రీఫండ్ చేస్తామని నిర్వాహక బృందం హామీ ఇచ్చింది. ఈ ప్రక్రియ సున్నితంగా జరిగేలా చూస్తామని వారు తెలిపారు. దాదాపు రెండు దశాబ్దాల తర్వాత షకీరా భారత ప్రేక్షకులను అలరించనుండటంతో అభిమానులు ఎంతో సంతోషించారు. ఈ వాయిదా వార్త వారిలో నిరాశను మిగిల్చింది. కొత్త తేదీలపై త్వరలో ప్రకటన వెలువడే అవకాశం ఉంది.



## ఆ ఒక్క విషయంలో... ప్రపంచంలోనే తొలి స్థానంలో పాకిస్థాన్..


**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 22 :**
పాకిస్థాన్ అంటేనే ఎప్పుడూ అంతర్గత కలహాలు, సంక్షోభం, ఉగ్రవాదం, పేదరికం, నిరుద్యోగం, మౌలిక సదుపాయాల కొరత.. తదితర కారణాలతో నిండి ఉంటుంది. దశాబ్దాలుగా ఉగ్రవాదానికి కేరాఫ్ అడ్రస్ గా పాకిస్థాన్ మారుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే తాజాగా విడుదలైన గ్లోబల్ టెర్రరిజం ఇండెక్స్ లో పాకిస్థాన్ తొలి స్థానంలో నిలిచింది. ఇక గతేడాది జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్ లో పాకిస్థాన్ కు చెందిన ఉగ్రవాదులు దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. ఈ దాడిలో 26 మంది టూరిస్టులు ప్రాణాలు కోల్పోయారు.గ్లోబల్ టెర్రరిజం ఇండెక్స్ లో తొలిసారిగా పాకిస్థాన్ ఫస్ట్ ప్లేస్ లో నిలిచింది. 2025లో ప్రపంచవ్యాప్తంగా పాకిస్థాన్ ఉగ్రవాద కార్యకలాపాలు 6 శాతం పెరిగిన నేపథ్యంలో ఈ గ్లోబల్ టెర్రరిజం ఇండెక్స్- 2026 లో పాకిస్థాన్ తొలి స్థానానికి ఎగబాకింది. ఈ నివేదికను ఇన్ స్టిట్యూట్ ఫర్ ఎకనామిక్స్ అండ్ పీస్ ప్రచురించింది. ఇక గతేడాది పాకిస్థాన్ లో 1,329 మరణాలు నమోదయ్యాయి. దాంతో ఆ దేశంలో భద్రతపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.ఈ నివేదిక ప్రపంచవ్యాప్తంగా దాదాపు 163 దేశాల్లోని పరిస్థితులను స్టడీ చేసింది.




పాకిస్థాన్.. తన సరిహద్దు దేశాలతో కొనసాగిస్తున్న సంబంధాలనూ పరిగణలోకి తీసుకుంది. అఫ్గానిస్తాన్ తోపాటుగా అలాగే తెహ్రీక్- ఐ- తాలిబాన్ పాకిస్థాన్ అండ్ బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ లాంటి ఉగ్రవాద సంస్థల నుంచి ప్రపంచ దేశాలకు భద్రతా పరమైన సమస్యలు ఎదురైనట్లు స్పష్టం అవుతోంది. అలాగే ఈ పరిశోధనలో పాకిస్థాన్ లో ఉగ్రవాదం కారణంగా మృతి చెందుతున్నవారి సంఖ్య 2013 నుంచి గణనీయంగా పెరుగుతోంది. ఈ మేరకు 2025 లో 1,139 ఉగ్రవాద మరణాలు, 1,045 ఉగ్రవాద ఘటనలు జరిగాయి.ఇక పాకిస్థాన్ లో తెహ్రీక్- ఐ- తాలిబాన్ పాకిస్థాన్ అత్యంత ప్రమాదకరమైన టెర్రర్ గ్రూప్ గా పేరుగాంచింది. అలాగే ప్రపంచంలో మూడో అతిపెద్ద ప్రమాదకర గ్రూప్ గా నిలిచింది. 2009 నుంచి టీటీపీ ద్వారానే 67 శాతానికి పైగా దాడులు జరిగినట్లు వెల్లడైంది. గతేడాది నుంచి ఈ ఉగ్రవాద సంస్థ మరింత యాక్టివ్ గా పని చేస్తున్నట్లు తేలింది. ఈ దాడులు 25 శాతం పెరిగాయి. ఈ సంస్థ దాడులు ఎక్కువగా ఖైబర్ పంఖ్తున్వా ప్రావిన్స్ లోనే జరిగాయి. ఇక గ్లోబల్ టెర్రరిజం ఇండెక్స్ లో పాకిస్థాన్ తొలిస్థానంలో నిలవగా బుర్కినా ఫసో, నైజీరియా, నైగర్, మాలి, సిరియా, సోమాలియా, డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, కొలంబియా, ఇజ్రాయెల్ తర్వాతి స్థానంలో నిలిచాయి.

## స్పై కెమెరాతో 3,000 ప్రైవేట్ క్షణాలల వీడియోల రికార్డింగ్.. తోటి వైద్యురాలిపై డాక్టర్ బ్లాక్‌మెయిల్

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 22, రాజ్‌కోట్ :**
గుజరాత్‌లోని రాజ్‌కోట్‌లో ఒక వైద్యుడు తన వృత్తికే కళంకం తెచ్చేలా ప్రవర్తించిన ఘటన వెలుగులోకి వచ్చింది. తన సహోద్యోగిపై ఉన్న ఏకపక్ష ప్రేమతో, ఆమె ప్రైవేట్ క్షణాలను రికార్డ్ చేసి బ్లాక్‌మెయిల్ చేస్తున్న డాక్టర్ కమల్ నందాను పోలీసులు బుక్ చేశారు. సాధు వాసాని రోడ్డులోని ఒక క్లినిక్‌లో డెలివరీ రూమ్‌లోని బల్బ్ హోల్డర్‌లో ఇతడు రహస్యంగా స్పై కెమెరాను అమర్చినట్లు పోలీసులు గుర్తించారు. లైట్ స్విచ్ ఆన్ చేసిన ప్రతిసారీ ఆ కెమెరా దృశ్యాలను రికార్డ్ చేసి మెమరీ కార్డ్‌లో నిక్షిప్తం చేసేలా ఏర్పాటు చేశాడు.దర్యాప్తులో భాగంగా పోలీసులు నిందితుడి నుంచి ఏకంగా 3,000కు పైగా వీడియోలను స్వాధీనం చేసుకున్నారు. 2023 నుండి ఈ నిఘా కొనసాగుతున్నట్లు సమాచారం. నిందితుడు ఎప్పటికప్పుడు మెమరీ కార్డ్‌లను మారుస్తూ డేటాను సేకరించేవాడు. బాధితురాలైన మహిళా డాక్టర్ మరొక సహోద్యోగితో ఉన్న ప్రైవేట్ వీడియోలను తీసి, వాటిని సోషల్ మీడియాలో లీక్ చేస్తానని బెదిరింపులకు దిగాడు. ఈ క్రమంలోనే రూ. 25 లక్షల రూపాయల డిమాండ్ చేయగా, ఇప్పటివరకు బాధితుల నుండి రూ. 50 వేలు వసూలు చేసినట్లు పోలీసులు తెలిపారు.ఈ కుట్రలో డాక్టర్ కమల్ నందాతో పాటు మరికొందరు



మధ్యవర్తులు, జర్నలిస్టుల అవతారమెత్తిన వ్యక్తులు కూడా ఉన్నట్లు తేలింది. వీరందరూ కలిసి బాధితులను మానసికంగా వేధిస్తూ డబ్బు కోసం ఒత్తిడి తెచ్చారు. ఈ కేసులో మొత్తం 12 మందిపై ఎక్స్టార్షన్ (వసూళ్లు), నేరపూరిత కుట్ర, ఐటీ చట్టం కింద కేసులు నమోదు చేశారు. బాధితురాలు మరో వ్యక్తితో సన్నిహితంగా ఉండటం తట్టుకోలేక, పగతోనే నిందితుడు ఈ అఘాయిత్యానికి ఒడిగట్టినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. ప్రస్తుతం ఈ కేసులో ప్రమేయం ఉన్న మిగిలిన వారిని పట్టుకునేందుకు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ప్రొఫెషనల్ రంగాల్లో, ముఖ్యంగా ఆసుపత్రుల్లో ఇలాంటి నిఘా పరికరాల దుర్వినియోగం జరగడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. వైద్య సంస్థలు తమ అంతర్గత భద్రతను పటిష్టం చేసుకోవాలని అధికారులు సూచించారు.

# నార్మెట్టలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 22, నారాయణఖేడ్ :** సిద్దిపేట్ నియోజకవర్గంలోని నార్మెట్టలో ప్రజా పాలన ప్రగతి -ప్రణాళిక లో భాగంగా ఆదివారం నాడు ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవ కార్యక్రమం మరియు రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమంలో భాగంగ ఏర్పాటుచేసిన భారీ బహిరంగ సభలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు రాష్ట్ర మంత్రివర్గం, సహచర ఎమ్మెల్యేలతో కలిసి పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి. ఈ కార్యక్రమానికి నారాయణఖేడ్ నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున రైతులు భారీ బహిరంగ సభలో పాల్గొనడం జరిగింది.

# పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన సర్పంచ్ జెరిపోతుల కరుణాకర్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 22, యాదాద్రి భువనగిరి ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీన ఉపాధి హామీ పథకం ధ్వారా మంజూరైన 10 లక్షల రూపాయలతో చేపట్టిన సిసి రోడ్డు పనులను సర్పంచ్ జెరిపోతుల కరుణాకర్ ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జిట్టా కిషన్ యాదవ్, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, నల్ల రాజు, ధ్యాన బోయిన నవీన్, తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దేవరుప్పల మల్లేష్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు ధ్యానబోయిన బొందయ్య, జెరిపోతుల చంద్రయ్య, ధ్యాన బోయిన కరుణాకర్, ధ్యాన బోయిన పోచయ్య, కొడారి పరమేష్, గుండ ప్రభాకర్, కొడారి భగవంతు, కొడారి నాగరాజు, పాల లక్ష్మి నారాయణ, గుంటి బాల్ నర్సయ్య, గుంటి గంగయ్య, గుంటి మహేష్, తుమ్మల సోమయ్య, పాల మణెమ్మ, వెంకటమ్మ, స్వరూప, యాదమ్మ, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కౌటాల మండలంలో జన భవిత ట్రస్ట్ వార్షికోత్సవం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 22, ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలంలో మార్చి 22, ఆదివారం జన భవిత చారిటబుల్ ట్రస్ట్ (జెబిసిటి) తొలి వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ట్రస్ట్ స్థాపకుడు చంద్రశేఖర్ జాడే (యుఎస్ఏ - ఎన్ఆర్ఐ), చైర్మన్ వరలక్ష్మీ జాడే, అధ్యక్షుడు సురేష్ డోంగ్రే హాజరయ్యారు. ఈ సందర్భంగా మాతా సంస్థతో భాగస్వామ్యం కుదిరిందని ప్రకటించారు. విజేత హాస్పిటల్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. పిల్లల సాంస్కృతిక కార్యక్రమాలు, యోగ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.ట్రస్ట్ ద్వారా విద్య, వైద్యం, ఆర్థిక సాధికారత రంగాల్లో సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. స్పోకెన్ ఇంగ్లీష్, పోటీ పరీక్షల తరగతులు నిర్వహిస్తున్నామని, త్వరలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తరగతులు ప్రారంభించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కౌటాల సర్పంచ్ నక్క శంకర్, బిఆర్ఎస్ నాయకులు కొంగ సత్యనారాయణ, మాజీ జెడ్పీ చైర్మన్ గణపతి, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ రమేష్ కుమార్, మరియు ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ది అభివృద్ధి కాదు.. అంతా అవినీతే : బీజేపీ చీఫ్ రామచంద్రరావు

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 22, రంగరెడ్డి జిల్లా ప్రతినిధి:** మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టుకు బీజేపీ ఎప్పుడూ వ్యతిరేకం కాదని తెలంగాణ బీజేపీ చీఫ్ రామచంద్రరావు స్పష్టం చేశారు. కానీ.. పేదల ఇళ్లను కూలగొట్టడాన్ని ఎప్పుడూ వ్యతిరేకిస్తూనే ఉంటామని తెలిపారు. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టుపై నిర్వహించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అనంతరం రామచంద్రరావు మాట్లాడుతూ.. గాంధీ సరోవర్ ప్రాజెక్టు కోసం రూ.7000 కోట్ల ప్రజాధనాన్ని ఖర్చు చేయడమే కాకుండా.. పేదల ఇళ్లను కూలగొట్టడం సరికాదన్నారు. దీనిని ఎప్పటికీ వ్యతిరేకిస్తూనే ఉంటామన్నారు. మూసీ పక్కన ఉన్న అక్రమ కట్టడాలపై మాత్రం ఎందుకు చర్యలు తీసుకోవట్లేదని ప్రశ్నించారు. పేదల పక్షాన ఎవరూ లేరని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే చూస్తూ ఊరుకోమన్నారు.హైదరాబాద్ నగరం సుందరీకరణ కావాలి కానీ.. అది పేదల ఇళ్లను, వారి జీవితాలను దెబ్బతీసేలా ఉండకూడదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధి ఏమీ ఉండదని, అంతా అవినీతే కనిపిస్తోందన్నారు. కేసీఆర్ రూ.లక్షన్నర కోట్లతో కాళేశ్వరాన్ని నిర్మిస్తే.. రేవంత్ రెడ్డి దానిని మూసేశ్వరంగా మారుస్తున్నారని విమర్శించారు. చివరికి తెలంగాణను అభివృద్ధి చెందకుండా మూసేస్తారని దుయ్యబట్టారు. ఇక ఈ పవర్ పాయింట్ ప్రజెంటేషన్లో ఇరిగేషన్ రంగ నిపుణులు వెదిరె శ్రీరామ్ ప్రజల ఇళ్ల కూల్చివేతలపై కొన్ని ప్రత్యామ్నాయాలను వివరించారు. మూసీనదిలో కాలుష్యం, డ్రైనేజీ వ్యర్థాలు కలవకుండా శుద్ధిచేయాల్సిన అవసరం ఉందన్నారు. మూసీనీటి నుంచి రైతులు స్వచ్ఛమైన పంటలను పండించినపుడు మూసీ పునరుజ్జీవం సక్సెస్ అయినట్లుగా భావించాలన్నారు. సిటీ ఏరియాలో మాత్రమే శుద్ధి చేస్తే పైనుంచి వచ్చే సీవరేజ్ అంతా ఎక్కడికి పోతుందన్న ఆలోచన లేకుండా ఎలా చేస్తున్నారని ప్రశ్నించారు. దీనిపై ప్రభుత్వం ఆలోచించాలని సూచించారు.



# ఘనంగా సైనిక గ్రూప్ సంస్థ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారీ ప్రసాద్ ముదిరాజ్

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 22, యాదాద్రి భువనగిరి ప్రతినిధి :** ఆలేరు సైనిక యూత్ మోటివేషనల్ సొసైటీ (సైనిక గ్రూప్) స్థాపించి 5 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర కార్యవర్గం, జిల్లా కమిటీ సభ్యులు కలిసి సంస్థ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఆదివారం ఆలేరు లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థాపకులు, చైర్మన్ డాక్టర్ అరిగే లోకేష్ ముదిరాజ్ రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులను ఉద్దేశించి ప్రసంగించారు. సంస్థ వాట్సాప్ మాధ్యమం ద్వారా స్టేట్, సెంట్రల్ పోలీసు ఉద్యోగాలకు చదివే నిరుపేద విద్యార్థులకు ఉచితంగా కవాతు శిక్షణ, బుక్స్, ఆన్లైన్ క్లాసెస్ చెబుతూ ఇప్పటివరకు రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన 175 మందికి పైగా అభ్యర్థులను ఆర్మీ, పారామిలిటరీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ ఉద్యోగాలకు ఎంపిక అయ్యేలా చేసింది అని ఇంకా మునుముందు తమ సంస్థ సేవలను నిరుపేద కుటుంబం నుండి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలకు నిజాయితీగా సన్నద్ధమయ్యే అభ్యర్థులకు చేరువ అయ్యేలా చేస్తాము అని సంప్రదించగలరు అని తెలిపారు. త్వరలోనే ఎస్.వై.ఎం.ఎస్ యాప్ ను సృష్టించి అభ్యర్థులకు సులభమైన మార్గం ద్వారా ఉన్నచోటే చదువుకోవడానికి వీలుగా ఆప్ ను తీసుకువస్తాం అని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారి ప్రసాద్ ముదిరాజ్, జాయింట్ సెక్రటరీ నితీష్,రాష్ట్ర కమిటీ సభ్యులు రామకృష్ణ ముదిరాజ్, వీరన్న, మహేష్ మరియు వివిధ జిల్లాల కమిటీ సభ్యులు విక్రమ్ ఆదిత్య, ప్రవీణ్ నాయక్, నర్సింగ్, జ్యోతి, సంతోషిణి తదితరులు పాల్గొన్నారు.



# బెట్టింగ్ యాప్‌లకు బిగ్ షాక్...300 ప్లాట్‌ఫామ్‌లు బ్లాక్ చేసిన భారత ప్రభుత్వం

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 22, ఢిల్లీ:** భారత దేశంలో చట్టవిరుద్ధంగా నడుస్తున్న ఆన్‌లైన్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్ కార్యకలాపాలపై కేంద్ర ప్రభుత్వం మరింత కఠినంగా వ్యవహరిస్తోంది. తాజాగా అక్రమంగా పనిచేస్తున్న 300కు పైగా గ్యాంబ్లింగ్ వెబ్‌సైట్లు, మొబైల్ యాప్‌లను బ్లాక్ చేసినట్లు అధికారులు వెల్లడించారు. దీంతో ఇప్పటివరకు కేంద్రం బ్లాక్ చేసిన అక్రమ ప్లాట్‌ఫామ్‌ల మొత్తం సంఖ్య 8,400కు చేరింది.

**అక్రమ సైట్లపై చర్యలు..**

కాగా బ్లాక్ చేసిన ఈ ప్లాట్‌ఫామ్‌లలో ఆన్‌లైన్ స్పోర్ట్స్ బెట్టింగ్ యాప్‌లు, క్యాసినో గేమింగ్ సైట్లు, బెట్టింగ్ ఎక్స్ఛేంజ్‌లు ప్రధానంగా ఉన్నాయి. అంతేకాకుండా డబ్బు వెచ్చించి ఆడే కార్డ్ గేమ్స్, రమ్మీ తరహా యాప్‌లు, మట్కా నెట్‌వర్క్‌లతో సంబంధం ఉన్న యాప్‌లపై కూడా ప్రభుత్వం దృష్టి పెట్టింది. విదేశీ సర్వర్ల ద్వారా పనిచేస్తూ భారతీయ వినియోగదారులను లక్ష్యంగా చేసుకున్న యాప్‌లను ప్రత్యేకంగా గుర్తించి బ్లాక్ చేస్తున్నారు.అక్రమ గేమింగ్ కార్యకలాపాలను అరికట్టేందుకు కేంద్రం తీసుకొచ్చిన ఆన్‌లైన్ గేమింగ్ ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ యాక్ట్, 2025 కీలకంగా మారింది. 2025 అక్టోబర్ 1 నుంచి అమల్లోకి వచ్చిన ఈ చట్టం ప్రకారం చట్టవిరుద్ధంగా బెట్టింగ్ లేదా గ్యాంబ్లింగ్ నిర్వహిస్తే 3 ఏళ్ల వరకు జైలు శిక్ష, భారీ జరిమానాలు విధించేలా నిబంధనలు ఉన్నాయి.

**ప్రత్యేక నియంత్రణ సంస్థ..**

ఈ రంగాన్ని సమర్థంగా నియంత్రించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆన్‌లైన్ గేమింగ్ అథారిటీ ఆఫ్ ఇండియాను ఏర్పాటు చేసింది. ఈ సంస్థ అక్రమ యాప్‌లను గుర్తించడం, సాంకేతికంగా బ్లాక్ చేయడం, వినియోగదారుల ఫిర్యాదులను పరిష్కరించడం వంటి బాధ్యతలు నిర్వహిస్తోంది.ఈ అక్రమ బెట్టింగ్ సైట్ల ద్వారా పెద్ద ఎత్తున మనీలాండరింగ్, పన్ను ఎగవేత జరుగుతున్నట్లు కేంద్రం గుర్తించింది. బ్యాంకింగ్, డిజిటల్ పేమెంట్ గేట్వేలను దుర్వినియోగం చేస్తూ కోట్ల రూపాయలు విదేశాలకు తరలిస్తున్న నెట్‌వర్క్‌లపై కూడా దర్యాప్తు కొనసాగుతోంది. ప్రత్యేకంగా యువతను ఆకర్షించేలా సోషల్ మీడియా, ఇన్‌ఫ్లుయెన్సర్ ప్రమోషన్ల ద్వారా ఈ యాప్‌లు విస్తరిస్తున్నాయి. సులభంగా డబ్బు సంపాదించవచ్చని చెప్పి వినియోగదారులను మోసం చేస్తున్న ఘటనలు పెరుగుతున్నాయి. దీనిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోంది.ప్రభుత్వం ప్రజలను అప్రమత్తం చేస్తూ, గుర్తింపు లేని యాప్‌లు, వెబ్‌సైట్లలో డబ్బు పెట్టవద్దని హెచ్చరిస్తోంది. అక్రమ గేమింగ్ యాప్‌లలో పాల్గొనడం కూడా నేరమని స్పష్టం చేసింది. వినియోగదారులు అధికారికంగా అనుమతించిన ప్లాట్‌ఫామ్‌లను మాత్రమే ఉపయోగించాలని సూచిస్తోంది. సాంకేతికతను వినియోగించి అక్రమ గ్యాంబ్లింగ్ నెట్‌వర్క్‌లను పూర్తిగా నిర్మూలించేందుకు కేంద్రం మరిన్ని చర్యలు తీసుకోనుంది. అంతర్జాతీయ స్థాయిలో కూడా ఇతర దేశాలతో కలిసి ఈ సమస్యను ఎదుర్కోవాలని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం.



# జిల్లా వాలీబాల్ ట్రోఫీని గెలుచుకున్న మల్లపురం యువత

హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 22, యాదాద్రి భువనగిరి ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామం యువత వాలీబాల్ ట్రోఫీని గెలుచుకుంది వారికి ట్రోఫీ నిర్వాహకులు బహుమతి అందజేయడం జరిగింది. విషయం తెలుసుకున్న గ్రామ వార్డు సభ్యులు వారికి మల్లాపురం పక్షాన విజయోత్సవ శుభాకాంక్షలు ఈ ట్రోఫీలో పాల్గొన్న క్రీడాకారులు సిద్దు, రంజిత్, జానీ, సంపత్, హేమంత్, ప్రణయ్, సంతు, బన్నీ, లక్ష్మణ్ లకు వార్డు సభ్యులు కర్రె చంద్రశేఖర్, గోపి ఎల్లయ్య, శిఖ శ్రీనివాస్ ఆభినందనలు చెప్పారు.



# పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 22, యాదాద్రి భువనగిరి ప్రతినిధి :** ఆలేరు మండలం, కొల్లూరు గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఇటీవల మరణించిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కటికె రామచందర్ మరణించగా వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇటీవల మరణించిన మాలి రంగా రెడ్డి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ గ్యాధపక నాగరాజు, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు వెంకట పాపి రెడ్డి, కొంతం శ్యామ్, ఆయిలి కృష్ణ, ఎండీ అజీమ్, గాజుల చంద్రయ్య, గ్యాదపక మధు, ఆయిలి వెంకటేష్, యాదగిరి, ఎండీ అలీ తదితరులు పాల్గొన్నారు





# రామ్ చరణ్ 'పెద్ది'లో మృణాల్ ఠాకూర్ ఐటమ్ సాంగ్..?

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, డైరెక్టర్ బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో వస్తున్న భారీ యాక్షన్ డ్రామా 'పెద్ది' సినిమాపై ఓ ఆసక్తికర ప్రచారం జరుగుతోంది. ఈ చిత్రంలోని ఓ ప్రత్యేక గీతంలో ప్రముఖ నటి మృణాల్ ఠాకూర్ కనిపించనున్నట్లు ఇండస్ట్రీ వర్గాల్లో జోరుగా ఊహాగానాలు వినిపిస్తున్నాయి.ఈ స్పెషల్ సాంగ్‌లో మృణాల్‌తో పాటు మరో ఇద్దరు హీరోయిన్లు కూడా ఉంటారని కొందరు అంటుండగా, కేవలం ఆమె మాత్రమే ఉంటుందని మరికొన్ని వార్తలు వినిపిస్తున్నాయి. అయితే, ఈ వార్తలపై చిత్రబృందం నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు.ప్రస్తుతం 'పెద్ది' చివరి దశ షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ పనులతో శరవేగంగా ముందుకు సాగుతోంది. ఈ చిత్రంలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, శివ రాజ్‌కుమార్, జగపతి బాబు, దివ్యేందు, బోమన్ ఇరానీ వంటి సీనియర్ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఆర్ రత్నవేలు సినిమాటోగ్రఫీ, నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

# "లిటిల్ ఇండియా" పై ఇరాన్ భీకర దాడి- ఇజ్రాయెల్ డిఫెన్స్ లెస్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 22 :** ఇరాన్ యుద్ధం నేపథ్యంలో హార్ముజ్ జలసంధి గుండా సురక్షిత రవాణా ప్రయత్నాలకు బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, నెదర్లాండ్స్, జపాన్ సిద్ధంగా ఉన్నామని ప్రకటించాయి. ఈ మేరకు ఓ జాయింట్ స్టేట్ మెంట్ విడుదల చేశాయి. ప్రపంచవ్యాప్తంగా ఇంధన వ్యవస్థను స్థిరీకరించడంలో భాగంగా ఈ చర్యలు తీసుకుంటామని వెల్లడించాయి. ఈ విషయంలో అమెరికా, ఇజ్రాయెల్ తో కలిసి పని చేయడానికి సంసిద్ధతను వ్యక్తం చేశాయి.ఈ పరిణామాల మధ్య ఇరాన్ మరింత దూకుడుగా వ్యవహరించింది. భీకర దాడికి దిగింది. ఇజ్రాయెల్ న్యూక్లియర్ టౌన్ డిమోనాపై క్షిపణులతో విరుచుకుపడింది. ఈ దాడిలో 47 మందికి పైగా గాయపడ్డారు. వారిలో పలువురి పరిస్థితి ఆందోళనకరంగా ఉంటోంది. బీర్‌షెబా సొరోకా ఆసుపత్రిలో వారికి చికిత్స అందిస్తోన్నారు. జనావాసాలపై ఈ దాడులు జరిగాయని ఇజ్రాయెల్ ఆరోపిస్తోంది. ఈ దాడుల్లో అనేక భవనాలు కుప్పకూలాయి. వాటి శిథిలాల మధ్య చిక్కుకుని పలువురు గాయపడ్డారు.డిమోనా.. ఇజ్రాయెల్ న్యూక్లియర్ టౌన్ గా పేరుంది. లిటిల్ ఇండియాగా పిలుస్తారీ పట్టణాన్ని. ఆ దేశ అణ్వాయుధ కార్యకలాపాలకు ప్రాంతాన్ని గుండెకాయగా భావిస్తారు. నేరుగా ఇరాన్ ఈ టౌన్ పైనే దృష్టి సారించింది. మిస్సైళ్లను సంధించింది. వీటిని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ ఎందుకు ఇంటర్ సెప్ట్ కాలేకపోయిందనేది సవాలక్ష డాలర్ల ప్రశ్నగా మారింది. అత్యంత శక్తిమంతమైన ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ గల ఇజ్రాయెల్.. ఈ మిస్సైళ్లను పసిగట్టలేకపోయింది. వీటిని అడ్డుకోలేకపోయింది.ఈ బాలిస్టిక్ క్షిపణులను అడ్డుకోవడంలో డిఫెన్స్ సిస్టమ్ ఎందుకు విఫలమైందనే విషయంపై ఇజ్రాయెల్ ఆరా తీస్తోంది. చివరి నిమిషంలో కొన్ని ఇంటర్‌సెప్టర్‌లను ప్రయోగించినా అవి ఇరాన్ బాలిస్టిక్ క్షిపణులను ఛేదించలేకపోయాయని సైన్యం తెలిపింది. ఈ ఘటనపై విచారణ జరుగుతుందని ఐడీఎఫ్ స్పష్టం చేసింది.ఈ దాడి అనంతరం అంతర్జాతీయ అణుశక్తి సంస్థ స్పందించింది. అణ్వాస్త్ర ప్రదేశాలపై దాడులు చేసే విషయంలో సంయమనం పాటించాలని కోరింది. డిమోనాలో గానీ నెగెవ్ లో గానీ అణు కేంద్రాలకు నష్టం జరగలేదని తెలిపింది. తమ దేశంలోని నటాంజ్ అణు సంపద కేంద్రంపై గతంలో జరిగిన దాడికి ప్రతిస్పందనగానే డిమోనాపై దాడి చేశామని ఇరాన్ పేర్కొంది.డిమోనా పట్టణానికి లిటిల్ ఇండియా అనే గుర్తింపు ఉంది. ఇక్కడ పెద్ద సంఖ్యలో భారతీయ-యూదులు నివసిస్తోన్నారు. వారిలో చాలామంది మహారాష్ట్రకు చెందినవారే. పట్టణ జనాభాలో సుమారు 30 శాతం భారతీయ మూలాలున్నవారే. మరాఠీ ఇక్కడ విస్తృతంగా మాట్లాడతారు. స్థానిక దుకాణాల్లో సోన్‌పాప్‌డీ, గులాబ్ జామున్, పాప్రి చాట్, భేల్‌పూరి వంటి భారతీయ రుచులు లభిస్తాయి. యువతలో క్రికెట్‌కు ఆదరణ ఉంది. భారత్ లో ఉన్నట్టుంటిక్కడ

## ప్రభాస్ కల్కి 2లో జేడీ చక్రవర్తి.. హైదరాబాద్ షెడ్యూల్‌లో బిజీబిజీ..?

ప్రభాస్ లీడ్ రోల్‌లో నటించిన సైన్స్ ఫిక్షన్ జోనర్ కల్కి 2898 ఏడీ. మహానటి ఫేం నాగ్ అశ్విన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి సీక్వెల్ కల్కి 2 కూడా రాబోతుందని తెలిసిందే. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉంది. సీక్వెల్‌పై ఆసక్తికర వార్త ఒకటి అభిమానులు, మూవీ లవర్స్‌ను ఖుషీ చేస్తోంది.టాలీవుడ్ యాక్టర్ జేడీ చక్రవర్తి కల్కి 2 టీంతో జాయిన్ అయ్యాడట. తాజా టాక్ ప్రకారం జేడీ చక్రవర్తి హైదరాబాద్‌లో జరుగుతున్న షెడ్యూల్‌లో దుల్కర్ సల్మాన్, అమితాబ్ బచ్చన్ కలిసి జాయిన్ అయ్యాడని ఇన్‌సైడ్ టాక్. కాగా డైరెక్టర్ నాగ్ అశ్విన్ జేడీ చక్రవర్తికి ఎలాంటి రోల్ ఇచ్చాడు.. దీనిపై నాగ్ అశ్విన్ టీం నుంచి ఏదైనా అఫీషియల్ అప్‌డేట్ వస్తుందేమో చూడాలి మరి. కల్కి 2లో దీపికా పదుకొనే ప్లేస్‌లో మరో నటిని తీసుకోనుండగా.. అది ఎవరనేది క్లారిటీ రావాల్సి ఉంది.వైజయంతీ మూవీస్ తెరకెక్కించిన కల్కి 2898 ఏడీ ప్రపంచవ్యాప్తంగా 2024 జూన్ 27న తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదలై.. గ్లోబల్ బాక్సాఫీస్ వద్ద రూ.1100 కోట్లకుపైగా వసూళ్లు రాబట్టింది. కల్కి 2898 ఏడీలో బాలీవుడ్ భామ దిశా పటానీ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటించగా.. లెజెండరీ యాక్టర్లు అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, రాజేంద్రప్రసాద్, పశుపతి ఇతర కీలక పాత్రలు పోషించారు. బెంగాలీ నటుడు శాశ్వత ఛటర్జీ విలన్‌గా నటించాడు.ఫస్ట్ పార్టులో కనిపించిన అన్ని పాత్రలు సీక్వెల్‌లో ఉంటాయా..? అన్నది తెలియాల్సి ఉంది.



# రూ.2 కోట్లు మోసపోయిన కన్నడ నటి రన్యా రావు!

కన్నడ చిత్ర పరిశ్రమను కుదిపేసిన గోల్డ్ స్మగ్లింగ్ కేసులో నిందితురాలైన నటి రన్యా రావుకు సంబంధించి ఓ విస్తుపోయే నిజం బయటపడింది. అక్రమ మార్గంలో కోట్లు సంపాదించాలని స్మగ్లింగ్ మొదలుపెట్టిన ఆమె, అదే ప్రయత్నంలో ఏజెంట్ చేతిలో మోసపోయి రూ.2 కోట్లు నష్టపోయినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణలో వెల్లడైంది.తక్కువ ధరకు నేరుగా ఆఫ్రికా గనుల నుంచి బంగారం కొనుగోలు చేయాలని రన్యా ప్లాన్ చేసింది. ఇందుకోసం 'బెన్' అనే ఉగాండా ఏజెంట్‌ను నమ్మింది. అయితే, ఆ ఏజెంట్ ఆమె నుంచి రూ.2 కోట్లు తీసుకుని, బంగారం ఇవ్వకుండా మోసం చేశాడు.ఆఫ్రికాలో మోసపోయిన తర్వాత, రన్యా తన పంథా మార్చింది. దుబాయ్ మార్కెట్లో బంగారం కొని భారత్‌కు అక్రమంగా తరలించడం ప్రారంభించింది. తన సవతి తండ్రి సీనియర్ పోలీస్ అధికారి (ఏడీజీపీ) కావడంతో ఎయిర్‌పోర్టులో లభించే 'ప్రొటోకాల్' సౌకర్యాన్ని దుర్వినియోగం చేసింది. దీని ద్వారా కస్టమ్స్ అధికారుల కళ్లుగప్పి సులభంగా తప్పించుకునేది.2024 మార్చి నుంచి 2025 మార్చి మధ్య కేవలం ఏడాది కాలంలోనే ఆమె 15 సార్లు దుబాయ్ వెళ్లివచ్చినట్లు అధికారులు గుర్తించారు. ఈ పర్యటనల్లో సుమారు 127 కిలోల బంగారాన్ని స్మగ్లింగ్ చేసినట్లు ఈడీ తన ఛార్జ్ షీట్‌లో పేర్కొంది. దీని విలువ సుమారు రూ.102 కోట్లు ఉంటుందని అంచనా.ప్రస్తుతం ఈ కేసులో రన్యా రావు బెంగళూరు సెంట్రల్ జైలులో ఉంది. డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) ఆమెకు సుమారు రూ.102.55 కోట్ల భారీ జరిమానా విధించింది. ఈ కేసులో ఆమె తండ్రి పాత్రపై కూడా అంతర్గత విచారణ కొనసాగుతోంది.

## మోటోక్రాస్ రేసింగ్‌తో దూసుకొస్తున్న 'బైకర్'..

# ట్రైలర్‌తో అంచనాలు పెంచిన శర్వానంద్!

టాలీవుడ్ హీరో శర్వానంద్ నటిస్తున్న తాజా చిత్రం 'బైకర్' ట్రైలర్ విడుదలై సోషల్ మీడియాలో భారీ హల్‌చల్ సృష్టిస్తోంది. మోటోక్రాస్ రేసింగ్ నేపథ్యంలో రూపొందిన ఈ స్పోర్ట్స్ డ్రామా ఇండియన్ సినిమాల్లో అరుదుగా చూసే జానర్ కావడంతో ప్రేక్షకుల్లో ఆసక్తి మరింత పెరిగింది. ఈ సినిమాలో శర్వానంద్ 'విక్కీ' అనే రేసర్ పాత్రలో స్టైలిష్ మేకోవర్‌తో కనిపిస్తూ ఆకట్టుకుంటున్నారు. దర్శకుడు అభిలాష్ రెడ్డి తెరకెక్కిస్తున్న ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ సంస్థ నిర్మిస్తోంది. ట్రైలర్ చూస్తుంటే విజువల్స్, రేసింగ్ సన్నివేశాలు హాలీవుడ్ స్థాయిలో ఉండటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. బైక్ రేసింగ్ అంటే ప్రాణం పెట్టే ఒక యువకుడు తన లక్ష్యం కోసం చేసే పోరాటాన్ని దర్శకుడు ఎమోషనల్‌గా చూపించబోతున్నట్లు అర్థమవుతోంది.ఈ సినిమాలో మరో ప్రధాన ఆకర్షణ రాజశేఖర్ పోషించిన తండ్రి పాత్ర. శర్వానంద్-రాజశేఖర్ మధ్య వచ్చే సన్నివేశాలు ట్రైలర్‌కు హైలైట్‌గా నిలిచాయి. తండ్రీకొడుకుల మధ్య ఉన్న భావోద్వేగాలకంటే, వారి మధ్య జరిగే ఇగో క్లాష్ కథకు కీలకంగా కనిపిస్తోంది. "నువ్వు అందరికంటే ముందు రాలేదు.. అందరూ నీకంటే వెనుక వచ్చారు" వంటి డైలాగ్స్ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. టెక్నికల్ పరంగా కూడా సినిమా బలంగా కనిపిస్తోంది. సంగీత దర్శకుడు గిబ్రాన్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ట్రైలర్‌కు మరింత ఎలివేషన్ ఇచ్చింది. "బైకర్ అంటే స్పీడ్ కాదు.. రెస్పెక్ట్" అనే డైలాగ్ సినిమా థీమ్‌ను స్పష్టంగా తెలియజేస్తోంది. రేసింగ్ కేవలం వేగం మాత్రమే కాకుండా క్రమశిక్షణ, గౌరవం కూడా అవసరమని ఈ చిత్రం చెప్పబోతుందని అర్థమవుతోంది.ఇక హీరోయిన్‌గా మాళవిక నాయర్ నటిస్తుండగా, బ్రహ్మాజీ, అతుల్ కుల్కర్ణి వంటి ప్రముఖులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. శర్వానంద్ ఈ పాత్ర కోసం ఫిజికల్‌గా చేసిన కష్టం కూడా ట్రైలర్‌లో స్పష్టంగా కనిపిస్తోంది. ఏప్రిల్ 3న విడుదల కానున్న ఈ సినిమా ట్రైలర్ ఇచ్చిన ఇంపాక్ట్ చూస్తుంటే, శర్వానంద్ కెరీర్‌లో ఇది ఒక మైలురాయిగా నిలిచే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. యాక్షన్‌తో పాటు ఫ్యామిలీ ఎమోషన్స్ మిళితమైన ఈ 'బైకర్' అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉందనే నమ్మకంతో చిత్ర యూనిట్ ముందుకు సాగుతోంది.




Edited, Published and Owned by Konadoddi Naveen Kumar and Printed at Srinith Publications Falcon Printing Press #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. And Published from #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. Editor's Konadoddi Naveen Kumar, Dr.Tadhkal Rahul Kumar Reg. No.TEL-TEL/2023/12249. Email.HyderabadPulse23@gmail.com, Web:www.HyderabadPulse.com, Cell: +91-94406 53413, +91-9989834020.